
ఈనాడు
తిరుపతి
ఆదివారం అక్టోబరు 6, 2024





చిన్నశేష వాహనంపై చిద్విలాసం



హంస వాహనంపై వీణాపాణిగా..

అంగరంగ వైభవంగా రెండోరోజు బ్రహ్మోత్సవాలు



స్నపన తిరుమంజనం

వేణుమాధవా.. ఆపద్బాంధవా



తిరుమల, న్యూస్‌టుడే: గోవిందనామ స్మరణతో సప్తగిరులు మార్మోగుతున్నాయి. భక్తులతో తిరుమల కిటకిటలాడుతోంది. శ్రీవేంకటేశ్వర స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ఉదయం చిన్నశేష వాహన సేవ జరిగింది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడుగంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు శ్రీమలయప్ప స్వామివారు సరస్వతీదేవి అలంకారంలో హంస వాహనాన్ని అధిరోహించారు. గ్యాలరీల్లో భక్తులు స్వామివారి వైభోగాన్ని కనులారా వీక్షించి పునీతులయ్యారు. శ్రీవారి దర్శనం కోసం భక్తులు క్యూలైన్‌లో శిలాతోరణం వరకు వేచిఉన్నారు. వాహనసేవల్లో పెద్దజీయర్, చిన్నజీయర్, తితిదే ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్‌వో శ్రీధర్, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

- బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవేంకటేశ్వర నృత్య కళాశాలతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన బృందాల ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి.



కోదండరాముడిగా అలరించిన కళాకారుడు



నేటి వాహన సేవలు

మూడో రోజు ఆదివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు సింహ వాహన సేవ, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు ముత్యపు వాహనసేవ జరగనుంది.



ఆకట్టుకున్న యువతుల నృత్యరూపకం



తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. తమిళుల పవిత్ర మాసం పెరటాసి, శ్రీవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో సర్వదర్శనానికి ఎస్ఎస్‌డీ టోకెన్లు లేకుండా వచ్చిన భక్తుల రద్దీ శనివారం ఆకస్మికంగా పెరిగింది. సర్వదర్శనానికి వీరికి దాదాపు 24 గంటలకుపైగా పడుతోందని తితిదే ప్రకటించింది. క్యూలైన్‌లో భక్తులకు తితిదే శ్రీవారి సేవకుల ద్వారా తాగునీరు, పాలు, అన్నప్రసాదం పంపిణీ చేస్తున్నారు. రూ.300 ప్రత్యేక ప్రవేశదర్శనం టికెట్లు పొందిన భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్-1లోని పది కంపార్ట్‌మెంట్లలో వేచిఉన్నారు. వీరికి మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. శుక్రవారం శ్రీవారిని 54,866 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.2.60 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

టమాటా కిలో రూ.వంద

వెంకటగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: టమాటా ధర ఒక్కసారిగా రూ.వంద పలికింది. వారం క్రితం వరకు రూ.40 ఉండగా అమాంతంగా రెట్టింపును దాటింది. వెంకటగిరి పట్టణంలోని దుకాణాల్లో శనివారం పలికిన ధరలు కొనుగోలుదారుల్లో అయోమయాన్ని రేకెత్తించాయి. కొన్ని రోజుల క్రితం వరకు ఆటోల్లో తిరిగి రూ.వందకు ఐదారు కిలోలు విక్రయించారు. ఒక్కసారిగా కిలో రూ.వంద చేరడంతో ఆందోళన చెందుతున్నారు.







వకుళమాత కేంద్రీయ వంటశాలలో హారతి ఇస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు →



EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

INNOVATIVE TECHNOLOGY:- Wanted APP Developers and Web Designer, Send your resume with details & Experience, Innovative Business Ideas and Business Plans are Invited Best Ideas will be Rewarded with Cash Prize and Selected Projects will be Funded, No Need of any Paments and any Conditions. Good and Selected Projects will be Financed with Terms and Conditions. Contact Number:- 74160 22293, 97040 28633. Mail Id: pralayalayakaverirekha8@gmail.com, vinnuvinnu34358@gmail.com.

Bell Fresh Foods Parota, Chapathi, Poori Distributors కావలెను. Ct.: 9032356717.

FOR SALE

For Sale Excellent Condition overhead 15T Crane, Injection Moulds for Jumbo, F&V Milk Etc. for more details Contact @ 9904944615 or mail to tarkesh1patel@yahoo.co.in

తిరుపతి నగరంలో రామకృష్ణ థియేటర్ సర్కిల్ వద్ద రన్నింగ్‌లో ఉన్న రెస్టారెంట్ పూర్తి సామానులు, ఫర్నిచర్‌తో అమ్మబడును. Cont: 86868 62871.

CONSULTANCY SERVICES

We provide consultancy services for contractors working on road projects at pan India level. interested parties may contact us at vaishno.corporatecommunications@gmail.com

BUILDING CONSTRUCTION

WATER PROOFING

Hi-Tech Water Proofing, All Leakage Works, Tanks, Bathrooms, Slabs, Side Walls, Crock Filling, Pressure Grt. 10Y Gty. ✆ 7095112131.

EDUCATION

WANTED: B.Sc., (N), M.Sc., (N) & MPT Faculty Few Management Seats are Available for BPT & B.Sc., (N). Contact No: ✆ 95156 56253/ 92478 93939.

INDUSTRY

MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్సులు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

PROFESSIONAL SERVICES

VAASTU

పరిశోధన అనుభవము గల వాస్తుశాస్త్ర నిపుణులు గౌరు వాస్తు మునియ్య. పాత ఇల్లు వాస్తు మార్పులు చెప్పబడును. క్రొత్త ఇంటి ప్లానులు ఇవ్వబడును. 100% మీ ఇంటి నిర్మాణం అయ్యేంత వరకు అందుబాటులో ఉండగలను. 96409 64570.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 93999 55545.

FLAT FOR SALE

BAIRAGIPATTEDA

TUDA Approved, 1st Floor Wood Work POP Ceiling Ready to move Fresh 3 BHK Flat for Sale. East/ North Corner Flat at 1st Floor @ kesavayanagunta 1562 sqft for my own Flat. 72 LAKHS. Call: 63016 63544, 86862 67772.

KORLAGUNTA

ఉపాధ్యాయ నగర్, 3వ అంతస్తు, తూర్పు ముఖం 2BHK, 12 సంవత్సరాల ఫ్లాట్, 1067 sft (12.5 అంక ల్యాండ్ షేర్), కబోర్డ్స్, కార్ పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యాలతో Rs.37 లక్షలు. Ph: 9849263261

GENERAL

కొర్లగుంట మారుతినగర్, తిరుపతి Opp: DBR హస్పటల్, JKS అపార్ట్‌మెంట్ 2 BHK 1134 Sft ఫ్లాట్స్ అమ్మబడును. శ్రీనివాసం వెనుక. ✆ 9490271391, 8142959396.

Ready to Occupy: తిరుపతి, గొల్లవానిగుంట 150 అ॥ రోడ్‌లో & చెన్నై - బెంగళూరు NH6 దగ్గర, మల్లంగుంటలో 2 BHK, 3 BHK Flats అమ్మబడును. Free car facility to visit. ✆ 72880 55456, 63023 03567.

తిరుపతి, కపిలతీర్థం దగ్గర 1 BHK, తూర్పు ముఖం Pent హౌస్, ఉపాధ్యాయ నగర్‌లో 3 BHK ఉత్తర ముఖం మరియు తిరుచానూరు, మాయబజార్ నందు 5th ఫ్లోర్‌లో 2 BHK పడమర ముఖం ఫ్లాట్లు అమ్మబడును. ✆ 95028 53449.

Apartments with 15 units 2 BHK flats with total builtup area of 15700 Sq.Ft Sale near taj hotel in Tirupati. Useful for home stay Accommodations for Immediate possession. Interested buyers pls cont: 93921 74441, 81790 70775.

HOUSE FOR SALE

GENERAL

COMMERCIAL Cum Residential Building 3600 sqft (36 sqft width and 100 sqft Length) Two Floors for Sale. at G.S. Mada Street, Tirupati. ✆ 97045 87840.

రేణిగుంట KLM హాస్పిటల్ దగ్గరలో 108 అంకణాలలో కట్టిన 2 ఫ్లోర్స్ బిల్డింగ్ అమ్మకానికి కలదు. (3 BHK ఇంటితోపాటు) స్కూల్స్, హాస్పిటల్స్, కాలేజ్‌లు, హోమ్‌స్టే ఆఫీసులకు అనువైనది. ✆ 90101 41122.

తిరుపతి నడిబొడ్డున పూలవీధిలో 3 పోర్షన్స్ కొత్తగా కట్టిన ఇల్లు అమ్మబడును. సింగిల్ బెడ్‌రూమ్స్ -(2), డబుల్ బెడ్‌రూం -(1). 350 అం॥ బోర్‌వెల్ కలదు. Cont: ✆ 94402 47107.

LAND FOR SALE

GENERAL

చెన్నై- బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ హైవేకి 1 కి.మీ దూరంలో పలమనేరు ప్రక్కన గడ్డూరు దగ్గర 5 ఎకరాల భూమి అమ్మబడును. బ్రోకర్లు లేరు. నేరుగా సంప్ర: ✆ 92431 14117.

PLOT FOR SALE

THANAPALLI CIRCLE

తనపల్లి రోడ్డులో TUDA అనుమతి పొందిన శ్రీవారి టెంపుల్ బెల్స్ లేఔట్ నందు 'తూర్పు ముఖం' 40 అడుగుల రోడ్డు, 33x60 = 55 Ank జాగ @ Rs.1,37,000 ఒక అంక, తాజ్ హోటల్ నుండి 1.5 Km దగ్గర్లో, సకల సౌకర్యాలతో ఇండ్ల మధ్యలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అనువుగా Ph: 9849263261.

GENERAL

Tuda Approved Plots, Near Taduku, Puttur, 30 x 40, 5 Lakhs Only. Contact: 98492 84874.

దసరా ఆఫర్; నెల్లూరు సిటీ, గూడూరులో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు Ready గా ఉన్న మా లేఅవుట్‌లో లోను వసతి మరియు ఫ్రీ రిజిస్ట్రేషన్ ఆఫర్‌తో ప్లాట్లు అమ్మబడును. ✆ 79954 34866

Brundavanam 80 feet - 24 Ankanams Hero 60 feet 3rd bit - 45 Ankanams postal colony - 50 Ankanams. Tirupati. Contact: 81431 11079.

165 ankanams plot for sale near Air Bypass Road. 5.5 lakhs per ankanam. Ph: 8073415714

తిరుపతి - రేణిగుంట Whitefield Venture తుడ అప్రూవల్ లేఔట్ నందు తూర్పుముఖం 1917 Sq.ft కొలత గల Plot అమ్మబడును. Ph.No: ✆ 73374 16523.

తిరుపతి గోవిందరాజస్వామి గుడి దక్షిణ మాడ వీధిలో 20 అడుగులు వెడల్పు, 125 అడుగులు పొడవు 75 అంకణములు ఖాళీ స్థలము విక్రయించబడును. ✆ 84980 78076.

తిరుపతి RTC బస్టాండ్ నుండి కేవలం 6 KM లో పలు కార్పొరేట్ ఆకార్డ్ - ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్, శ్రీ చైతన్య - ఎమరాల్డ్ కాలేజ్, CPR - Signature విల్లాస్, ప్రముఖ VERITAS SAINIK SCHOOL దాటగానే c.రామాపురం వద్ద 150 feets రోడ్‌కు ఆనుకున్న మా Phase-1 వెనుక Phase-2 TUDA అప్రూవ్ లేఔట్ నందు అభివృద్ధి చేస్తున్న శ్రీ పద్మావతి లీలా కృష్ణ గార్డెన్స్ లేఔట్ లో PLOTS అమ్మకమునకు కలవు. సంప్ర. 73861 43336.

తిరుపతి-తిరుచానూరు, MNM పెట్రోల్ బంక్ బైపాస్ రోడ్డుకు ఉత్తరంగా కొత్తపాళ్యం లేఅవుట్‌లో ప్లాట్ నెం: 162, 61 x 44 = 75 అంణలు నార్త్ మరియు వెస్ట్ కార్నర్ తుడా అప్రూవ్ కల్గిన ప్లాటు అమ్మబడును. ✆ 98495 95987.

తిరుపతి తాటితోపు వద్ద ఒక అం: రూ 1,99,000/- లక్ష, పాపానాయుడుపేట శివుని గుడి దగ్గర 20 అం. 1,80,000/- లక్ష, అప్పలాయగుంట శ్రీ వెంకటేశ్వర గుడి వద్ద 20 అం. 1,80,000/- లక్ష Cont: 83090 97277.

Urgent Sale తూర్పు వాకిలి 1419 sft (33 W X 43 L) Approved Plot 33 ft రోడ్డు, ఐఐటి దగ్గర ఏర్పేడు to వెంకటగిరి రోడ్డు పల్లంపేట వద్ద కేవలం 22L. Con: 91772 23100, 83282 10044.

తిరుపతి-తూకివాకం గ్రామంలో ఇల్లు కట్టుకోవడానికి అనువైన 47 అంకణముల ప్లాట్ అమ్మకానికి కలదు. Con: 63051 72489, 94919 31250.

తిరుపతి- సాయి బాలాజీ నగర్, తుడా అప్రూవ్ లేఔట్ 36 x 66' (66 అంకణాలు), North facing, Ready to build ప్లాట్ అమ్మకానికి కలదు. Con: Ph: 63051 72489, 94919 31250.

తిరుపతి- తిరుచానూరు హైవేకు గల Toyoto Showroom ఎదురూగా Tuda వారు అభివృద్ధి చేస్తున్న లేఔట్‌కు వెళ్లే దారిలో రోడ్డుకు అనుకొని నూతన వెంచర్ సూరప్ప కశం నందు 60 x 33 కొలతల వెస్ట్ ఫేసింగ్ గల 2 Plots మాత్రమే అమ్మబడును. సంప్ర: 90100 22254.

ఖాళీ స్థలం అమ్మబడును. తిరుపతి, ప్రశాంతినగర్‌లో ఉత్తర-దక్షిణం 33, పడమర, తూర్పు 75 (33x75) పడమర రోడ్డు గల స్థలం అమ్మబడును. ✆ 79897 03691.

LEASE/ RENT

GENERAL

IDEAL FOR DHABA'S Godowns etc Vacant Land 8500 S.Ft Prime Location Kothapalli, Annamaya Marg Road, Near RK Developers, Tirupati (Very Near RTC BS) 91001 83283.

చిత్తూరు, మురకంబట్టు, అపోలో యూనివర్శిటీ ముందర 2 ఎ. ల్యాండ్ చుట్టూ కాంపౌండ్ గేట్ కలిగిన 10,000 చ॥అ॥ గోడౌన్లకు వేరే వాటికి అనుకూలంగా కలదు. వివరాలకు 83176 40109, 91770 39622.

WANTED

GENERAL

ప్రముఖ నిర్మాణ సంస్థకు హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, తిరుపతి నగరాలలో అపార్ట్‌మెంట్స్ నిర్మాణం కొరకు స్థలం కావలెను. ✆ 82977 01800.

CONSULTANCY

GENERAL

Stealth ఇంజినీర్స్ వారి దసరా మెగా ఆఫర్!!! కేవలం 1800/- each Sq.ft కే ఇల్లుకట్టి ఇవ్వబడును. మీకు నచ్చిన మీరు మెచ్చిన స్టీల్ మరియు సిమెంట్‌తో పక్కా అగ్రిమెంట్‌తో ఇల్లు కట్టి ఇవ్వబడును. అన్ని రకముల కమర్షియల్ కట్టడములు కేవలం 1350/ Sqft. మాత్రమే. Contact: ✆ 93936 26376, 81259 74598.

TO LET

Rs. 6500/- Pm In between Vaikuntapuram park and arch 1st floor 1 Bhk. Ph: 9704347900

2 BHK Portion with Closed Cupboards, 1st Floor, 20-1-415A8/6, Subash Nagar, 3rd Left Cross from Sri Mulasthana Yellamma Gudi, Tirupathi. ✆ 92913 33655, 92916 00612.

3 BHK 1700 SFT New Independant House Near Tiruchanuru Toyota Car Showroom. Car Parking. Contact: 83418 80862.

2 BHK Pent House at D.No.18-7-42, Prashanthi Nagar, Near Siva Sakthi Kalyanamandapam, TPT. Cont: 77804 82457.

SCIENTIFIC WARE HOUSES FCI Specification of 13500 Sq.ft each 2 Ware Houses Totalling 26,500 Sq.ft. is Readily available for Occupation for rent at Adjacent National Highway Near to the Airport PCR Ware Housing Ltd. D.No: 3-147, Guravarajupalli, Tirupati - Srikalahasti Road, Renigunta. 517520. Dist: Chittoor, Andhra Pradesh. Contact: ✆ 98490 46567, Email: pcrayulu@gmail.com, web: pcrgroup.in.

TO-LET
నెల్లూరు సిటీ నందు NH-16కు సమీపంలోని ఆటోనగర్‌లో 40 అడుగుల రోడ్డు ఫేసింగ్‌తో ఆఫీసులకు, పరిశ్రమలకు, గోడౌన్లకు పనికివచ్చు RCC బిల్డింగ్ 4500 Sq.feet (Two Floors) బాడుగకు కలదు.
వివరాలకు
77318 39773
90878 58551

TOLET
2BHK Flat with 24 hrs Water Facility in Ground Floor in Kamala Nilayam at SVP Colony, Tiruchanoor available
CONTACT
9000949468
8179063734

JOBS

తిరుపతి, దామినేడు ఫోర్డ్ కార్ షోరూమ్ ప్రక్కన పద్మావతి ప్యారడైజ్ నెల్లూరు రుచులు ఏసీ రెస్టారెంట్ నందు పనిచేయుటకు క్యాషియర్స్, స్టీవార్డ్స్, మార్కెటింగ్ సూపర్‌వైజర్స్ కావలెను. ✆ 91770 86320.

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే బ్రాహ్మణ కుటుంబంనందు అక్కడే ఉండి వంటకు స్త్రీలు (ఇద్దరు) మరియు కేర్‌టేకర్ కావలెను. Ph: 9866252220

క్రాంతి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ఆటోనగర్ బ్రాంచ్ ఆఫీస్ నందు గుమాస్తాలుగా పనిచేయుటకు 10 ఆపై చదివిన వారు మరియు ట్రాన్స్ పోర్ట్ రంగంలో అనుభవం కలిగిన అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెం. నందు సంప్రదించగలరు. Ph.No: 90745 89999.

Wanted 5Yrs Exp Manager for Car Accessories in showroom, Tirupati. send resume to: harshaaccessorieshr@gmail.com WhatsApp: 7330775454

WANTED TEACHERS: Higher Physics & Telugu. Sal: 20k to 35k. Primary all Subjects. Sal: 15k to 20k CBSE Curriculum, Mangalam, Tirupati. ✆ 94920 56843, 93923 22270.

Wanted Mother Teachers for I and II Classes with good communication skills in English Experience min 5 years BCM High School, Mangalam, TPT ✆ 96869 20968.

WANTED TEACHERS Reputed School in Renigunta seeking passionate and dedicated Teachers for Pre-Primary, Primary (all subjects) and High School (Science & Social). Contact: 76708 17007.

WANTED DCE/ B.Tech/ B.Arch candidates with AutoCAD/ pre DCR Software experience to work at S.V.Planners, Tirupati. Contact: 93 93 83 99 70.

రామకృష్ణ ఓల్డేజీహోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం॥ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్లు మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+ వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

తిరుపతి తిరుచానూరు రోడ్డులోని Hotel నందు పనిచేయుటకు Front Office (M/F) సెక్యూరిటీ గార్డ్స్, వంటమనిషి, హౌస్‌కీపింగ్, బెల్‌బాయ్, డ్రైవరు, వాచ్‌మెన్ కావలెను. ✆ 92478 93939.

ప్రముఖ రెడ్ శాండిల్ పామ్ లాండ్స్ సంస్థలో (పార్ట్/ పుల్) మార్కెటింగ్ చేయుటకు లీడర్స్ కావలెను. రిటైర్డ్ ఉద్యోగస్తులు, గృహిణులు, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, టీచర్స్‌కు ప్రాధాన్యత. 89776 24599, 70933 28674.

హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషంట్స్ను / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం.18k . ✆ 96402 58899, 96404 68899.

కర్ణాటక కొప్పళ జిల్లాలో గల కోళ్ళ ఫారంలో పని చేయుటకు సూపర్‌వైజర్స్, అకౌంటెంట్ కావలెను. phone: 7829928044

ప్రముఖ మ్యారేజీ బ్యూరోలో పనిచేయుటకు తమిళ్ చదవటము, మాట్లాడటము వచ్చిన స్త్రీ/పు కావలెను. కంప్యూటర్స్ నాలెడ్జ్ ఉన్న వారికి ప్రాధాన్యత. S.V.మ్యారేజీ లింక్స్, TPT. ✆ 83175 09381.

శ్రీసిటీలో ప్రముఖ MNC చాక్లెట్ తయారీ కంపెనీలో సేఫ్టీ ఆఫీసర్ కావలెను. 1950 ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీ చట్టం రూల్ 61A ప్రకారం సేఫ్టీ ఆఫీసర్ నియమించబడును. అర్హత: B.Tech, డిప్లొమా ఇన్ ఇండస్ట్రియల్ సేఫ్టీ మరియు తగిన అనుభవం కలిగి ఉండవలెను. అర్హత అనుభవాన్ని బట్టి Salary నిర్ణయించబడును మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి, అర్హత మరియు అనుభవం గలవారు ఈ క్రింది Mail Id కి Bio Data పంపగలరు. bhaskar.rao@mdlz.com

E-Kart నందు పనిచేయుటకు అర్జెంటుగా Male/ Female కావలెను. Qly: ఇంటర్, Any డిగ్రీ. Salary 14,500/- Online are Available. సెల్: 8074788223, 8555890812.

HEALTH & CARE — ఆరోగ్యమే మహాభాగ్యం

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజీ & ఐవీఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి, 0877-2220244, 7659077770
సంతానలేమి సమస్యా?
ఒకే చోట భార్యా భర్తలు స్పెషాలిటీ కన్సల్టేషన్ సర్వీసెస్ (గైనకాలజీ, ఆండ్రాలజీ)
ఆటోమేటెడ్ సెమన్ అనలైజర్ ద్వారా సెమన్ అనాలసిస్ చేసే ఏకైక హాస్పిటల్
కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, లేజర్, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్



Dr. K.Ramachandra — MBBS, MD(AIIMS, New Delhi), FICMCH, Chief Consultant Obstetrician & Gynaecologist, Laparoscopic & Infertility Specialist
Dr. K.HARSHA — MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DNAS, Consultant Urologist & Andrologist

CARDIOLOGY

వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్
డి.నెం. 10-3-206/ఎ3/ఎ, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి, 0877-2258183, 9490109100
ప్రముఖ గుండె వైద్య నిపుణులు
డా॥ సి.వెంకటరమణ
ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ)
- సంపూర్ణ గుండె చికిత్స
- ఇసిజి, 2డి ఇకో & కలర్ డాప్లర్
- పిడియాట్రిక్ (చిన్నపిల్లలు) గుండె స్కానింగు ✿ టియం.టి. హోల్టర్
- ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టి
- పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్
- వెంటిలేటర్ సదుపాయం
- 24 గం॥ ఐసియు

ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు
డా॥ ఆర్.నిరుపమ
ఎం.బి.బి.ఎస్., డిజిఓ
- స్త్రీలకు ప్రత్యేక క్లినిక్
- అడోలెసెంట్ కేర్ క్లినిక్
- పిల్లలు లేనివారికి చికిత్స
- గర్భిణి స్త్రీలకు చెకప్
- నార్మల్ డెలివరీ & సిజేరియన్ సెక్షన్‌లు
- సర్జికల్ సేవలు ✿ అల్ట్రాసౌండ్ స్కానింగ్
- ల్యాపరోస్కోపి మరియు క్రయోథెరపి

EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL
ప్రభుత్వ ఉద్యోగస్థులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు
24 గంటలు ఎమర్జెన్సీ, ICU
Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

DIAGNOSTIC

Xpert Diagnostic Centre
Dr.Nibandhana.G.
MD Micro, MIPC, DID, (UNSW Australia)
Consultant Microbiologist & Director
Hospital Infection Control Specialist (IFCAI)
Timings: Mon-Sat: 06.30 AM to 09.30 PM
Sun: 06.00AM to 02.00 PM
డోర్ నెం.10-3-206/ఎ2, ఎస్.వి.అపోలో ఫార్మసీ ఎదురుగా, వెంకటరమణ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.

Fbs/ PPBS/ RBS	9/-
RFT	99/-
CBC	99/-
T3, T4, TSH	149/-
Hba1C	249/-
Lipid Profile	249/-
LFT	349/-
Vitamin B12	349/-
Vitamin D	499/-

HEALTH CAMP Every 2nd & 4th Saturday and Every Sunday
HOME SAMPLE COLLECTION 98850 78650 | ONLINE TRACKING OF LAB REPORTS
89856 68406
99639 99481

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్



డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606
7337556382

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
- పక్షవాతం, మూర్ఛ వ్యాధి
- తలనొప్పులు, మెడ నొప్పి, నడుము నొప్పి
- నరములు, కండరముల బలహీనత
- తల, కాళ్ళు, చేతులు వణుకు
- మతిమరుపు
- నిద్ర మానసిక సమస్యలు

డా॥ యమ్. సుధాకర్ రావు
MD(Gold medalist), DM(Neuro)
Consultant Neurologist
Ex-Assistant Professor(SVIMS)
ప్రమీలా హాస్పిటల్ ఎదురుగా, 10-13-559/ఎ, కోటకొమ్మలవీధి, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2250600
99499 16060

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్
24 గం॥ స్ట్రోక్ కేర్ సెంటర్
పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి.
డా॥ రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో)
576, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి.
✆ 0877-2226668, 9394831151

PSYCHIATRIST

Dr. కె. కవిత, MD (Psy). మానసిక వైద్య నిపుణులు, శ్రీ వేంకటేశ్వర న్యూరో సైకియాట్రి క్లినిక్ మరియు కౌన్సిలింగ్ సెంటర్, (1st Floor, శ్రీ వేంకటేశ్వర ENT హాస్పిటల్) రష్ హాస్పిటల్ వీధి, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 95025 29719.

ఆశ్రిత చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్: Dr. కవిత, Dr. భారతి పిల్లల మానసిక వైద్యనిపుణులచే బుద్ధిమాంద్యం, ఆటిజం, ADHO, Speech Delay మరియు పిల్లల అన్ని మానసిక రుగ్మతులకు థెరపీలు మరియు చికిత్స లభించును. అబ్బన్నకాలనీ, తిరుపతి. Ph: 0877-2220541, 90307 94247.

SKIN

సూర్య స్కిన్ & హేర్ హాస్పిటల్, 208, కోటకొమ్మల వీధి, Opp: వినాయక స్వామి గుడి, తిరుపతి. ✆ 96666 30626, లేజర్ ట్రీట్‌మెంట్స్, Hair Loss, PRP, Skin Whitening, Pimple, Scar, Nail & Allergy Treatments.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

దరఖాస్తుల వివరాలు నమోదు చేయండి

ముకేశ్ కుమార్ మీనా

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: మద్యం దుకాణాల దరఖాస్తులు జోరు పెరిగింది. ఇప్పటివరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో 47 దరఖాస్తులు అందాయి. జిల్లా వ్యాప్తంగా 227 మద్యం దుకాణాలకు 107 దరఖాస్తులు అందగా నగరపాలక పరిధిలో 52 దరఖాస్తులు అందినట్లు అధికారులు వెల్లడించారు. మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని రెవెన్యూ ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం తిరుపతి అర్బన్ ఎక్సైజ్ కార్యాలయంలో టెండర్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్ల ప్రక్రియను పరిశీలించారు. కౌంటర్లు, టిక్కెట్ సిబ్బంది నియామకం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుదారుల వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలని, డిజిటల్ అసిస్టెంట్ ఆఫ్‌లైన్ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, బ్యాంకు సిబ్బంది డీడీలను పరిశీలించాలని స్పష్టం చేశారు. పర్యటనలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉప కమిషనర్ విజయశేఖర్, సహాయ కమిషనర్ శ్రీనివాసాచారి, తిరుపతి ఈఎస్ నాగ మల్లీశ్వరరెడ్డి, డిప్యూటీ ఇన్‌ఛార్జి బాలకృష్ణ, సీఐ రామచంద్ర, ఎస్సైలు పాల్గొన్నారు.

ఎక్సైజ్ ఏసీ తీరుపై నిరసన.. ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసాచారి అవమానించారని మీడియా ప్రతినిధులు ఆందోళనకు దిగారు. ముకేశ్ కుమార్ మీనా మీడియా సమావేశం ఉందని చెప్పడంతో గంటన్నర సమయం ఎదురు చూశారు. తర్వాత ఆయన వచ్చినప్పటికీ.. మీడియాను ఉపేక్షించడంతో ఏసీ తీరును ఆక్షేపిస్తూ నిరసనకు దిగారు. అనంతరం అధికారులు హామీతో శాంతించారు.



కౌంటర్లను పరిశీలిస్తున్న ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా తదితరులు

క్రికెట్ పోటీల విజేత నారాయణ వైద్య కళాశాల

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: పీజీ వైద్య విద్యార్థుల రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల విజేతగా నెల్లూరు నారాయణ వైద్య కళాశాల నిలిచింది. డా. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆదేశాల మేరకు ఎస్వీ వైద్య కళాశాల ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. తుదిపోరులో శ్రీకాకుళం జేమ్స్ వైద్యకళాశాల జట్టుతో నారాయణ జట్టు తలపడింది. మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా గుంటూరు ఎన్ఆర్ఐ వైద్య కళాశాల పీజీ విద్యార్థి డా. వినీత్ నిలిచారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖరన్ జ్ఞాపికలు అందజేశారు. వైస్ ప్రిన్సిపాళ్లు డా. వెంకటేశ్వర్లు, డా. తులసీ రామ్, డా. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ కప్‌తో నెల్లూరు వైద్య కళాశాల విద్యార్థులు

స్కూల్ గేమ్స్ ప్రారంభం నేడు

తిరుపతి(క్రీడలు): అండర్- 14, 17 స్కూల్ గేమ్స్ సమాఖ్య ఆధ్వర్యంలో 68వ రాష్ట్రస్థాయి బాలబాలికల త్రైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు శ్రీనివాస క్రీడా సముదాయం వేదికగా ఆది, సోమ, మంగళవారం జరగనున్నట్లు ఆ సమాఖ్య ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎస్.బాబు తెలిపారు.

తిరుపతి రూరల్‌లో పోక్సో కేసు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు తిరుపతి రూరల్ సీఐ చిన్నగోవింద తెలిపారు. గూడూరు మండలానికి చెందిన ప్రసాద్ (50) కొంతకాలంగా తిరుపతి గ్రామీణ మండలం గాంధీపురంలో ఉంటూ తాపీ మేస్త్రీగా పనిచేస్తూ జీవిస్తున్నాడు. అదే ప్రాంతంలో మూడో తరగతి చదువుతున్న బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఇంట్లో పిలిచి అసభ్యంగా ప్రవర్తించడంతో బాలిక తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చింది. స్థానికులు ప్రసాదుకు దేహశుద్ధి చేసి స్టేషన్‌లో అప్పగించారు.

భక్తులను విచారించిన తితిదే విజిలెన్స్ అధికారులు

తిరుమల, న్యూస్‌టుడే: మాధవ నిలయంలోని అన్నప్రసాద కేంద్రంలో జెర్రి కనపడిందని ఆరోపించిన వరంగల్‌కు చెందిన భక్తులను తితిదే విజిలెన్స్ అధికారులు విచారించినట్లు సమాచారం. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో వెళ్లి వారితో మాట్లాడారు. ఏ సమయానికి వారు అన్నప్రసాదానికి వెళ్లారు, జెర్రిని ఎలా గుర్తించారు, మొదట ఎవరికి చెప్పారు వంటి విషయాలను తెలుసుకున్నారు. సోషల్ మీడియాలో ప్రచారం కావడంపై అడిగినట్లు సమాచారం.

అసలేం జరిగింది..?

హత్యకు గురైన యువకుడు

ఏర్పేడు: రేణిగుంట మండలానికి చెందిన ఓ యువకుడు ఏర్పేడు మండలంలో హత్యకు గురైన ఘటన శనివారం వెలుగు చూసింది. సీఐ జయచంద్ర కథనం మేరకు.. రావిళ్లవారికండ్రిగ సమీపంలోని జరుకుల చలం ఆలయానికి వెళ్లే దారిలో మామిడితోటలో మృతదేహం ఉన్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. రేణిగుంట మండలం అత్తూరు పంచాయతీలోని మొలగముడి ఎస్సీకాలనీకి చెందిన ప్రవీణ్(35)గా గుర్తించారు. ఆతను పలు ప్రాంతాల్లో వంట పని చేస్తుంటాడని వెల్లడించారు. శరీరమంతా గాయాలు ఉండడంతో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారని సీఐ పేర్కొన్నారు. ఇక్కడికి తీసుకొచ్చి హత్యచేశారా..? బయట ప్రాంతంలో హత్యచేసి మృతదేహాన్ని ఇక్కడ పడేశారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

వస్త్ర వ్యాపారి ఆత్మహత్య

కోట, న్యూస్‌టుడే: కోటలో వస్త్ర దుకాణం నడుపుతున్న రాజస్థాన్‌కు చెందిన దయాలాల్(65) ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. మూడేళ్ల క్రితం జీవనోపాధి నిమిత్తం దయాలాల్ కోటకు వచ్చి దుకాణం ఏర్పాటు చేశాడు. కొద్ది కాలం క్రితం సొంతంగా దుస్తుల వ్యాపారాన్ని అద్దె భవనంలో ప్రారంభించారు. భార్య, నలుగురు పిల్లలు ఇక్కడే ఉంటున్నారు. వ్యాపారంలో నష్టాలు రావడంతో ఆర్థిక ఇబ్బందులకు గురయ్యాడు. ఈ క్రమంలోనే దుకాణంలోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

అలిపిరి నడక దారిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

తిరుమల: అలిపిరి నడకమార్గంలో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన శనివారం వెలుగు చూసింది. నరసింహస్వామి ఆలయం సమీపంలోని అటవీప్రాంతంలో 50 నుంచి 55 ఏళ్ల వయసుగల వ్యక్తి మృతిచెందడంతో స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సమీపంలో కర్ర, చెప్పులు ఉండగా పరిసరాల్లో వెదికితే ఎదుట మృతి చెందినట్లు భావిస్తున్నారు.

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతు ధర)	123
రిటైల్	145
లేయర్	110
బ్రాయిలర్స్	210
బ్రాయిలర్స్ స్కిన్ లెస్	239
లేయర్ మాంసం	187

JOBS

శ్రీనివాస హోంకేర్‌లో పేషెంట్ కేర్ సేవలు చేయుటకు Exp. స్త్రీపురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- 25,000/- వసతి భోజనం. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

నైల్ లిమిటెడ్, లెడ్ రీఫైనింగ్ ప్లాంట్ గాజులమండ్యం నందు Lab Assistant కొరకు B.Sc (Chemistry) కలిగిన అభ్యర్థులు కావలెను. ✆ 91776 89818, karthik@nilelimited.com

ప్రముఖ ఫోటో స్టూడియో నందు డిజైనర్, కొత్తగా ఫోటోగ్రఫీ నేర్చుకోవాలనే వారు, కంప్యూటర్ వర్క్ నిమిత్తం జీతం 8 వేల నుండి 25 వేలు వరకు ✆ 90663 63637.

ఇంటి పని మరియు పిల్లలని చూసుకోవడానికి 30-35 సంవత్సరాల వయసు స్త్రీ కావలెను. నడపడం తెలిసిన వారికి ప్రాధాన్యత. వసతి భోజనం కల్పించబడును. సం: 79893 11451.

WANTED
We are hiring for Assistant store Manager post (Female Only)
Aalankarna by Aadhi Botique
Near Lepakshi Hospital Karkambadi Road, Tirupati-517501
8790355079

BPO/ CALL CENTER

Wanted BPO Call Center Executive Female Telugu Qualify 10 to Any Degree Good Salary, place Renigunta Tirupati. Call: 7358126861, 9500144372

SECRETARIAT- OFFICE STAFF

Secretary Wanted at SriVidya Learning Center, English & Telugu (speaking/ typing) must. Location: Kanchi. Accommodation, meals provided. Salary based on qualifications. Call: +916302398399

TOURS AND TRAVELS

కోల్‌కత్తా, కాశీ యాత్ర, 15-2-25 నుండి 12 రోజులు, టికెట్ 22,000/- (రైలు, భోజనం, AC బస్సు, AC రూం). కె. వాసు, నెల్లూరు. సెల్: 94913 40504.

గురువాయూర్, కాశ్మీర్, విష్ణుమయ, పొలాచ్చి, సేలం, ఊటీ 19.10.24 తేదీ 8 రోజులు, టికెట్ 4500 (AC బస్సు) కె.వాసు, నెల్లూరు. ✆ 94913 40504



సీసీఎఫ్‌గా సెల్వం

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: అటవీశాఖ తిరుపతి సర్కిల్ సీసీఎఫ్‌గా పనిచేస్తున్న ఎన్.నాగేశ్వరరావు బదిలీ అయ్యారు. ఆయన అటవీశాఖ కేంద్ర కార్యాలయం వర్కింగ్ ప్లాన్ సీసీఎఫ్‌గా నియమితులయ్యారు. ఆయన స్థానంలో తిరుపతి శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శనశాల క్యూరేటర్ సి.సెల్వంకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పజెప్పారు. జిల్లా అటవీశాఖ అధికారిగా (డీఎఫ్‌వో) ఐఎఫ్ఎస్ అధికారి పి.వివేక్ నియమితులయ్యారు. ఆయన ఇదివరకు అన్నమయ్య జిల్లాలో పనిచేశారు. తిరుపతి బయోట్రిమ్‌కు స్టేట్ సిల్వికల్చరిస్ట్‌గా ఐఎఫ్ఎస్ అధికారి జి.జి. నరేందరన్ బదిలీపై వచ్చారు.

బహిరంగ వేలం

అక్టోబర్ నెల తేదీలు: 09, 16 & 23.10.2024

Vehicle No.	Description	Year
AP39UB1502	TATA SUMO GOLD-P	2017
AP03TK1001	TATA ACE GOLD	2018
AP39UJ2036	EICHER PRO 3019 BS6 FBT	2022
AP21TY5886	AL 3118 IL FBT	2014
AP03BB6450	TAFE 241	2012
AP03TE1447	SWARAJ MAZDA SARTAJ 5252 XM FBT	2015
AP26BD8119	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2016
AP03BZ6290	EICHER 380	2016
AP39TC9298	MAHINDRA MARAZZO-P	2019
AP26TD7949	TATA ACE MEGA	2016
AP39DE6660	SUNNY XE D DIESEL 5 SEATER	2016

గమనిక: పైన తెలిపిన వాహనముల యొక్క రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) మా యందు ఋణం పొంది వాహనము కొనుగోలుచేసి ఋణము చెల్లించనందువలన పలుమార్లు నోటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందున పై వాహనములను వేలము ద్వారా విక్రయించి ఋణము రాబట్టుకొనుటకు కంపెనీ నిర్ణయించడమైనది. షరతులు వర్తిస్తాయి

వేలము జరుగు ప్రదేశం : శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, ఎన్.హెచ్.నెం.205 తూకివాకం గ్రామం, ఆర్.పి.ఆర్.కన్వెన్షన్ సెంటర్ ప్రక్కన, తిరుపతి - 517320

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
డి.నెం.19-3-13/కె, 1వ అంతస్తు, హోండా షోరూమ్ దగ్గర, రేణిగుంట రోడ్డు, తిరుపతి - 517501, ఆంధ్రప్రదేశ్, ఫోన్:0877-2221287, సెల్: 9000080798

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ
లీజు ప్రకటన

Roc No.B/121/ETC/2024 — తేది: 06/10/2024

తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి పట్టణం, కాసా గార్డెన్స్ నందు గల విస్తరణ శిక్షణా కేంద్రం (ETC) కి చెందిన సుమారు 10 ఎకరాలు వ్యవసాయ భూమిని 2024-25 ఆర్థిక సంవత్సరానకు లీజుకి ఇవ్వబడును. మరియు సుమారు 170 వరకు మామిడి చెట్లు (బేనీషా)ను కూడా 18-10-2024 నుండి 31-07-2025 వరకు లీజుకు ఇవ్వబడును. సాగునీటి సౌకర్యం కలదు.

నిబంధనలు:
1. వ్యవసాయ భూమికి లీజు రుసుము ప్రతి ఎకరాకు రూ.25000/- నిర్ణయించడమైనది. మరియు లీజు దారులు రూ.50000/- ధరావతును చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనవలెను.
2. మామిడి చెట్లుకై లీజు రుసుం నిర్దిష్ట కాలానికి రూ.150000/-గా నిర్ణయించడమైనది. వేలంలో పాల్గొను పాటదారులు రూ.25000/- ధరావతు చెల్లించి వేలంపాటలో పాల్గొనవలెను.
3. బహిరంగ వేలంలో లీజు పొందిన గుత్తేదారుని ధరావతు తప్ప మిగిలిన ధరావతులు వాపసు చేయబడును.
4. నిబంధనల మేరకు విద్యుత్ సౌకర్యం కల్పించబడును.
5. నిబంధనల సడలింపులు, మార్పులు మరియు లీజు పైతం పై తుది నిర్ణయం మొదలగునవి ప్రిన్సిపాల్, ETC, శ్రీకాళహస్తి వారి అధికారంనకు లోబడి తీసుకొనబడును.

వ్యవసాయ భూమి మరియు మామిడి చెట్లు బహిరంగ వేలంను 17-10-2024 తేదీన ఉదయం 11 గంటలకు విస్తరణ శిక్షణా కేంద్రం, కాసా గార్డెన్స్, శ్రీకాళహస్తి పట్టణం నందు జరుపబడును.

- వేలంపై నిర్ణయాధికారం ప్రిన్సిపాల్, ETC, శ్రీకాళహస్తి వారిదే కలదు.

వివరములకు శ్రీ వి.సాయిప్రసాద్, ఆఫీసు మేనేజర్ గారిని సంప్రదించవలెను. (నం.9491043836)

ప్రిన్సిపాల్, విస్తరణ శిక్షణా కేంద్రం, శ్రీకాళహస్తి.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డ్ ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలకు పరిపాలనా కార్యాలయం: డి.నెం.3-6-478, 4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029, వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.27, 2వ అంతస్తు, ఆర్.సి.రోడ్డు, తిరుపతి-1, చిత్తూరు జిల్లా -517501

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అదికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది.01.10.2024 న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడ మైనదని ఋణగ్రహీతలకు మరియు సాదారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) మెస్సర్స్ వెంకటేశ్వర హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, యొక్క మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె.లక్ష్మినరసింహారావు, తండ్రి కె.కొండయ్య, నివాసం: డి.నెం.11-1-73, శ్రీ బాలాజి హౌస్, స్టేషన్ రోడ్డు, జిన్నా టవర్ దగ్గర, గుంటూరు- 522033
2) కె.పార్వతి, తండ్రి కె.లక్ష్మినరసింహారావు, నివాసం: డి.నెం.11-1-73, శ్రీ బాలాజి హౌస్, స్టేషన్ రోడ్డు, జిన్నా టవర్ దగ్గర, గుంటూరు- 522033
3) కె.సి.రెడ్డెప్పనాయుడు తండ్రి కె.సిద్దయ్య, నివాసం: ఇ.నెం.8-17/1, పద్మావతి పురం, తిరుచానూరు, చిత్తూరు జిల్లా

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.10,82,01,520/- (పదికోట్ల ఎనభై రెండు లక్షల ఒక వెయ్యి ఐదు వందల ఇరవై రూపాయలు మాత్రమే)

ఋణఖాతా నెం.
1)TRPT1TF05230001
ఋణమొత్తం రూ.2,50,00,000/- (రెండు కోట్ల యాభై లక్షల రూపాయలు మాత్రమే)
2) TRPT1TF1206060001
ఋణమొత్తం రూ.1,00,00,000/- (ఒక కోటి రూపాయలు మాత్రమే)
డిమాండ్ నోటీసు తేది:03.02.2024 స్వాధీనతా తేది: 01.10.2024

స్థిరాస్తుల వివరములు:-

షెడ్యూలు-ఎ:(రిజిష్టర్ విక్రయపత్రంనెం.8231/1998, తేది: 09.11.1998, ప్రకారం) గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు సిటీ మరియు మున్సిపల్ కార్పొరేషన్, చంద్రమౌళి నగర్, గుంటూరు గ్రామం, డి.నెం.7/డి & 7/సి మున్సిపల్ డి.నెం.5-87-60/ఎ, అసెస్‌మెంట్‌నెం.5025, గల ఆస్తికి హద్దులు: తూర్పు: శ్రీ మాటూరి జగన్నాథరావుకు చెందిన ఆస్తి -60అ. పడమర: శ్రీమతి స్వరాజ్యలక్ష్మి వద్ద నుండి కొనుగోలు చేసినది, విక్రయదారు(కె.పార్వతి)కి చెందిన ఆస్తి- 60అ. ఉత్తరం: ఈ ఆస్తికి చెందిన గోడ మరియు జాస్తి వెంకటేశ్వరరావుకు ఇంటి స్థలం - 24అ., దక్షిణం: ఇతరులకు చెందిన ఆస్తి, కొడాలి శ్రీరాం వద్ద నుండి కొనుగోలు చేసినది - 24అ. ఈ హద్దుల మధ్య స్థలం యొక్క విస్తీర్ణం 160 చ.గ. లేదా 133.78 చ.మీ. ఇందున వున్న ఆర్.సి.సి. రూఫ్ గల ఇల్లు, అనుబంధాలతో మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా.

షెడ్యూలు-బి:- ఐటంనెం.1:- (విక్రయపత్రాలు నెం.4533/1995, 4603/1995, తేది: 30.03.1995, 31.03.1995 ప్రకారం) గుంటూరు జిల్లా, గుంటూరుసబ్ జిల్లా, గుంటూరు టౌన్ మరియు మున్సిపల్ కార్పొరేషన్, చంద్రమౌళినగర్, గుంటూరు గ్రామం డి.నెం.8/1 గల ఖాళీ ఇంటి స్థలానికి హద్దులు: తూర్పు: ఎం.పెద్దపున్నయ్య గోడ, పడమర: చలపతి హౌసింగ్ & ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి స్థలం, ఉత్తరం: విక్రయదారు ఇ.రంగాచార్యులు మరియు ఇతరుల వద్దనున్న స్థలం, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, ఈ హద్దుల మధ్య 220 1/2 చ.గ. లేదా 184.36 చ.మీటర్ల ఖాళీ స్థలం. ఈ స్థలం డి.నెం.5-87-56/4 నందు ఉన్నది.

ఐటంనెం.2:- (రిజిష్టర్డ్ విక్రపత్రం నెం.4603/1995, తేది: 31.03.1995 ప్రకారం): గుంటూరు జిల్లా, గుంటూరుసబ్ జిల్లా, గుంటూరు టౌన్ మరియు మున్సిపల్ కార్పొరేషన్, చంద్రమౌళినగర్, గుంటూరు గ్రామం డి.నెం.8/1 గల ఖాళీ ఇంటి స్థలానికి హద్దులు: తూర్పు: ఎం.పెద్దపున్నయ్య గోడ, పడమర: చలపతి హౌసింగ్ & ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి స్థలం, ఉత్తరం: కె.చెన్నయ్య స్థలం, దక్షిణం: కె.పార్వతి స్థలం ఈ హద్దుల మధ్య 220 1/2 చ.గ. లేదా 184.36 చ.మీటర్ల ఖాళీ స్థలం. ఈ స్థలం డి.నెం.5-87-56/4 నందు ఉన్నది.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: గుంటూరు — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
తేది: 01.10.2024 — వి.గోపి, 8309124131



అలిపిరి శ్రీవారి పాదాల మండపంలో పిండి దీపాలు వెలిగిస్తున్న భక్తులు

పెరటాసి.. భక్తుల సిరి

శ్రీవారే విచ్చేసి ఆశీర్వదిస్తారని నమ్మకం..

తిరుపతి (బైరాగిపట్టెడ), తిరుమల, న్యూస్‌టుడే: కలియుగ ప్రత్యక్ష దైవం, దేవాదిదేవుడు, అందరికీ ఆరాధ్య దైవం, ఆపద మొక్కులవాడిగా, అనాథ రక్షకుడుగా శేషాచలం కొండలపై కొలువైన కోనేటి రాయునికి ఈ పెరటాసి మాసం ఎంతో విశిష్టమైనదిగా భక్తులు భావిస్తారు. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ పెరటాసి మాసం అక్టోబర్ 17వ తేదీ వరకు కొనసాగనుంది. మామూలుగా ఐదు శనివారాలు ఈ మాసంలో ఉంటాయి. ఈ పర్యాయం నాలుగు శనివారాలు మాత్రమే వచ్చాయి. చాలామంది భక్తులు తమ గృహాల్లో శనివారం స్వామివారికి తళిగలు వేసి మొక్కులు తీర్చుకుంటారు. ఆ గోవిందుడిని మనసారా భక్తితో ప్రార్థించి వేడుకుంటారు. తమ గృహాల్లో తళిగలు వేస్తే ఆ శ్రీవారు విచ్చేసి భుజిస్తారనే నమ్మకం భక్తుల్లో అనాదిగా ఉంది. ఇందుకు తగ్గట్లుగా ఈ పెరటాసి మాసం అంతా భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో నియమనిష్టలతో ఉంటారు. చాలామంది గోవింద మాలలు ధరించి ఆ శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. వాస్తవానికి ఈ పెరటాసి మాసం ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో తమిళనాడుతో కలిసి ఉన్న సమయంలో పురటాసి మాసంగా మొదలై, అది పెరటాసి మాసంగా మారింది. తెలుగు ప్రాంత ప్రజలు దీనిని తిరుమల శనివారాలు అంటారు. ఈ మాసంలోనే శ్రీమహావిష్ణువు శ్రీనివాసుని రూపంలో శ్రవణా నక్షత్రంలో ఏడుకొండలపై వెలిశారని వేంకటాచల మహత్యం తెలుపుతోంది. ద్రవిడ సాంప్రదాయం ప్రకారం తిరు అంటే శ్రీ అని అర్థం. తిరు నక్షత్రం అంటే శుభ నక్షత్రం అంటారు. అలాగే శ్రీనివాసుని తిరునక్షత్రమైన శ్రవణా నక్షత్రం రోజున శ్రీవారు ఆ ఏడుకొండలపై వెలిశారనేది భక్తుల విశ్వాసం, నమ్మకం. ఇదే అంశాన్ని శ్రీ వ్యాసమహర్షులవారు, శ్రీ స్కంద పురాణంలో, శ్రీ వేంకటాచల మహత్యంలో పేర్కొన్నారు.

ఊహ తెలిసిన నాటి నుంచి కాలినడకన వస్తున్నా



తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనార్థం చిన్నప్పుడు ఊహ తెలిసినప్పటి నుంచి కాలినడకన వస్తున్నా. ప్రతి పెరటాసి మాసంలో ఏదో ఒకరోజు తిరుమలకు రానిదే ఆ సంవత్సరం ముగియదు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా శ్రీవారి దర్శనం చేసుకోకుండా ఉండలేదు. స్వామి దయతో ఈ సంవత్సరం నా మనవడితో కలిసి తిరుమలలో స్వామివారిని దర్శించుకున్నా.

- కృష్ణవేణి(77), చెన్నై



కాలినడకన తిరుమల చేరుకుని శ్రీవారి దర్శనానికి వెళ్తున్న భక్తులు

కాలి నడకన తిరుమలకు..

ఈ పెరటాసి మాసంలోనే శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. తమిళనాడుకు చెందిన చాలామంది భక్తులు తమ గ్రామాల నుంచి కాలినడకన వందలాది కిలోమీటర్లు నడిచి వస్తారు. తిరుమలకు విచ్చేసి శ్రీవారిని దర్శించుకుంటారు. ఇక్కడ నుంచి తిరుగు ప్రయాణమైన తర్వాత వారి ఇళ్లకు చేరుకొని పిండి దీపాలు వెలిగించి నైవేద్యాలు సమర్పించి తళిగలు వేసి మొక్కులు తీర్చుకుంటారు.

పిండి దీపాలతో ఆరాధన

తిరుపతిలో అలిపిరి శ్రీవారి పాదాల మండపంలో చాలా సంవత్సరాలుగా భక్తులు అక్కడికి విచ్చేసి పిండి దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో ఆ స్వామివారిని కొలిచి మొక్కులు తీర్చుకుంటున్నారు.

తిరుమల శనివారాలుగా తెలుగు రాష్ట్రాల్లో

తెలుగు రాష్ట్రాల్లో కూడా శ్రీవారి భక్తులు తమ గృహాల్లో ఈ తిరుమల శనివారాలు ప్రారంభం నుంచే దేవుని గదిలో శంఖ, నామ, చక్రాలు నామం కొట్టుకుని తిరు చూర్ణంతో వేస్తారు. ప్రతిరోజు పిండి దీపాలు వెలిగించి తులసి మాలలు స్వామివారికి సమర్పిస్తారు. ఆదివారం ఒకటి, మూడు, ఐదు శనివారాల్లో తమ గృహాల్లో స్వామి వారికి ఇష్టమైన ప్రసాదాలు తయారు చేసి తళిగలు వేసి స్వామివారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. గతంలో ప్రతి ఒక్కరూ ఆయా గ్రామాల్లో భిక్షాటన చేసి బియ్యం, పప్పు దినుసులు సేకరించి అందరూ కలిసి ఐక్యంగా వంటలు చేసి స్వామివారికి ప్రసాదాలు సమర్పించేవారు. ఆటు తర్వాత ఆ గ్రామాల నుంచి వందలాదిమంది నడుచుకుంటూ తిరుమల చేరుకునే ఆనవాయితీ ఎప్పటినుంచో ఉంది.

ఈ మాసంలో తప్పక వస్తా



శ్రీవారి దర్శనానికి తమిళనాడు నుంచి ప్రతిఏటా పెరటాసి మాసంలో తప్పక వస్తా. చిన్నప్పుడు తల్లిదండ్రులతో, పెద్దయ్యాక ప్రత్యేకంగా తిరుమలకు కాలినడకన వచ్చే బృంద సభ్యులతో, ఇప్పుడు ఒంటరిగా వస్తున్నా. స్వామి దర్శనంకోసం ఎలాంటి ఇబ్బంది ఎదురైనా కలగదు. శ్రీవారి ఆశీస్సులతోనే మా జీవితం ప్రశాంతంగా గడుస్తోంది. కృతజ్ఞత చెబుతూ ఆయన సేవలో గడుపుతా.

- పవన్‌తాయి(75), మదురై, తమిళనాడు



శ్రీవారి ఆలయం ఎదుట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మాజీ ఎంపీ గల్లా జయదేవ్, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తదితరులు

శ్రీవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని కేంద్ర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం మధ్యాహ్నం దర్శించుకున్నారు. మాజీ ఎంపీ గల్లా జయదేవ్, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ పాల్గొన్నారు. **తిరుచానూరు:** పద్మావతి అమ్మవారిని కూడా కేంద్రమంత్రి దర్శించుకున్నారు. **శ్రీకాళహస్తి, రేణిగుంట:** రేణిగుంటను జాతీయ విమానాశ్రయంగా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర పౌరవిమానశాఖ మంత్రి కింజరపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. రేణిగుంట నుంచి శ్రీకాళహస్తిలోని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి స్వగృహంలో అల్పాహార విందుకు హాజరయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. రేణిగుంట విమానాశ్రయం ముందు భాగంలో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు ముఖ్య నేత నిరసన...

అన్నప్రసాదంలో జెర్రి అవాస్తవం : తితిదే

తిరుమల, న్యూస్‌టుడే: మాధవ నిలయంలోని అన్నప్రసాదంలో జర్రి కనిపించిందని వరంగల్‌కు చెందిన భక్తుడు చేసిన ఆరోపణలు వాస్తవ దూరమని తితిదే తెలిపింది. భక్తుల అవసరం మేరకు పెద్ద మొత్తంలో తితిదే అన్న ప్రసాదాలు తయారు చేస్తోందని, అంతటిలో జెర్రి యదాతథంగా ఉండే వీలులేదని, పెరుగన్నం కలిపేటప్పుడు ముందుగా వేడిచేసిన అన్నాన్ని బాగా కలియబెడతారని పేర్కొంది.

కానుకలివ్వకండి

గరుడసేవనాడు అలంకరించేందుకు చెన్నై నుంచి తిరుమల చేరుకునే గొడుగుల ఊరేగింపులో భక్తులు ఎలాంటి కానుకలు అందించరాదని తితిదే విజ్ఞప్తి చేసింది.

చిలకల మాల.. సుమనోహరా..!









తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారు అభిషేక ప్రియుడే కాదు అలంకార ప్రియుడు కూడా. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన స్నపన తిరుమంజనంలో శ్రీమలయప్ప స్వామి వారి అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీవిల్లి పుత్తూరు చిలకలతో సిద్ధం చేసిన పుష్పమాలలు, కిరీటాలను ప్రత్యేకంగా నుంచి తెప్పించారు. ఏలకులు, వట్టివేరు, బాదం, వివిధరకాల ఎండుఫలాలు, చందనం, నల్లద్రాక్ష, రోజ్ పెటల్స్, తులసీ దండలతో స్వామివారితోపాటు ఇద్దరు దేవేరులనూ ప్రత్యేకంగా అలంకరించారు. తితిదే ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో టన్ను సంప్రదాయ పుష్పాలు, పండ్లు, లతలతో వేదికను శోభాయమానంగా తీర్చిదిద్దారు. మాలలను చెన్నైకు చెందిన దాత విరాళంగా అందించారు.



శ్రీవారికి స్నపన తిరుమంజనం











సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయంలో అన్నపూర్ణగా



శ్రీకాళహస్తీశ్వరాలయంలో జ్ఞానాంబిక అమ్మవారు

సామాన్యుల చెంతకు అంతరిక్ష విజ్ఞానం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: సామాన్యుల చెంతకు అంతరిక్ష విజ్ఞానం తీసుకెళ్లాలన్న ఉద్దేశంతో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు నిర్వహిస్తున్నామని షార్ సంచాలకులు ఆర్ముగం రాజరాజన్ పేర్కొన్నారు. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్(షార్) ఆధ్వర్యాన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను శుక్రవారం నుంచి నిర్వహిస్తున్నారు. రెండో రోజు శనివారం సూళ్లూరుపేటలో అంతరిక్ష నడక చేపట్టారు. షార్ నియంత్రణ, విజిలెన్సు అధికారి శ్రీనివాసులురెడ్డి, విద్యార్థులు, ఉద్యోగులు, డైరెక్టర్, డీడీలు, తదితరులు పాల్గొన్నారు.



అంతరిక్ష నడకను జెండా ఊపి ప్రారంభిస్తున్న డైరెక్టర్ రాజరాజన్ తదితరులు



కార్యక్రమంలో నిస్సాన్ షోరూమ్ ఎండీ జగన్నాథరెడ్డి, డైరెక్టర్లు నిరంజన్, భారతి

తిరుపతి మార్కెట్లోకి నిస్సాన్ మాగ్నెట్

తిరుపతి(ఆటోనగర్), న్యూస్‌టుడే: తిరుపతి నిస్సాన్ షోరూమ్ యాజమాన్యం శనివారం కొత్త నిస్సాన్ మాగ్నెట్ కారును మార్కెట్‌లోకి ప్రవేశపెట్టింది. రేణిగుంట రోడ్డులోని షోరూమ్‌లో ఎండీ జగన్నాథరెడ్డి దానిని ఆవిష్కరించారు. ఆధునిక సాంకేతికత, సరికొత్త ఫీచర్లు, భద్రతపరమైన ఆప్షన్లతో కారును తీర్చిదిద్దినట్లు ఆయన అన్నారు. డైరెక్టర్లు సి.నిరంజన్, భారతి, హోషిమారెడ్డి, జనరల్ మేనేజర్ ఎన్.వి.ఎస్.శాస్త్రి పాల్గొన్నారు.

మూడోరోజు ప్రశాంతంగా టెట్

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: జిల్లాలో ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) మూడో రోజు శనివారం ప్రశాంతంగా జరిగాయి. జిల్లాలోని ఐదు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. ఉదయం 726 మందికిగాను 649 మంది, మధ్యాహ్నం 570 మందికిగాను 485 మంది హాజరయ్యారు.

వన్యప్రాణి విభాగం డీఎఫ్‌వో బాధ్యతల స్వీకరణ



హారిక

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పులికాట్ వన్యప్రాణి విభాగం డీఎఫ్‌వోగా ఇ.హారిక శనివారం స్థానిక కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఆమె రాజమహేంద్రవరంలోని ఏపీఎస్ఎఫ్‌ఏలో డిప్యూటి కన్జర్వేటర్‌గా పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న పి.శామ్యూల్ గుంటూరులోని అటవీ శాఖ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

ఇసుక ట్రాక్టర్ పట్టుకున్నందుకు బదిలీ బహుమతి

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: మండలంలోని ఇలుపూరు సమీపాన కాళంగి నది నుంచి ఇసుక అక్రమ రవాణా అడ్డుకుని, విధుల నిర్వహణలో తన ప్రాణాన్నే పణంగా పెట్టిన వీఆర్వో ఇల్లి శ్రీదేవిని బదిలీ చేస్తూ కలెక్టర్ వెంకటేశ్వర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాలకెళ్తే.. కాళంగి నుంచి రేయింబవళ్లు ఇసుకను తీసుకెళ్తున్నారు. ఇందులో అధికారపార్టీ వారే కీలక భూమిక పోషిస్తున్నారు. బుధవారం ఇలుపూరు నుంచి ఇసుక తెస్తున్న ట్రాక్టర్‌ను వీఆర్వో శ్రీదేవి, వీఆర్ఏలు పట్టుకున్నారు. ట్రాక్టర్ యజమాని ఎ.మణికంఠ అడ్డుకుని, పోలీసు ఠాణాకు తరలిస్తున్న వాహనాన్ని దారి మళ్లించాడు. దీనిపై వీఆర్వో ప్రశ్నిస్తూ అడ్డుకుంటూ, చరవాణిలో వీడియో తీస్తుండగా యజమాని ఆమెపై తిరగబడి, చరవాణిని కింద పడేశారు. ట్రాక్టర్లో ఉన్న వీఆర్ఏ వేలూరు సుబ్రహ్మణ్యంను కిందకు తోసేసి, ట్రాక్టర్‌ను తీసుకెళ్లారు. దీనిపై ఆమె ఉన్నతాధికారులతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటన జరిగిన మూడు రోజుల్లోనే వీఆర్వో శ్రీదేవిని తడ మండలం పులికాట్ తీరంలోని వేనాడుకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్వోను అభినందించి, అండగా ఉండాల్సిన అధికార యంత్రాంగం ఇసుక మాఫియాకు, రాజకీయ నేతలకు తలొగ్గి, ఆమెపై బదిలీ చర్యలు చేపట్టారు. సూళ్లూరుపేట డివిజన్‌లో ఇసుక మాఫియా ఆగడాలు ఎలా ఉన్నాయో చెప్పేందుకు ఈ ఉదంతమే నిదర్శనం.

పవన్‌కల్యాణ్‌పై రెట్టింపు గౌరవం

రేణిగుంట, న్యూస్‌టుడే: సనాతన ధర్మంపై సూటిగా మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌పై ఎటువంటి ఎఫ్ఐఆర్ నమోదైనా పర్వాలేదుగాని ఆయనపై రెట్టింపు గౌరవం పెరిగిందని ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు తెలిపారు. తమిళనాడులో పవన్ కల్యాణ్‌పై కేసు నమోదవడం పట్ల శనివారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడారు. పవన్‌కల్యాణ్ అన్ని మతాలను గౌరవిస్తూ తన మతాన్ని గౌరవిస్తున్నానని అర్థమయ్యే భాషలో తెలిపారని దీన్ని తప్పు పట్టాల్సిన అవసరం లేదన్నారు. లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు సిట్ నియమించిందని తీర్పు వచ్చేంత వరకు వేచి ఉండాలని తెలిపారు.

విమానాశ్రయానికి బెదిరింపు సందేశం

ఏర్పేడు, న్యూస్‌టుడే: తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయంపై దాడి చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్‌లో బెదిరింపులకు పాల్పడుతున్నారని విమానాశ్రయం భద్రతా సిబ్బంది శనివారం ఏర్పేడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ జయచంద్ర కథనం మేరకు.. శుక్రవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు హిందీలో బెదిరింపులకు పాల్పడ్డారు. దీనిపై సీఐఎస్ఎఫ్ క్రైమ్ ఇంటెలిజెన్స్ వింగ్ ఎస్సై నాగరాజు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని బాలిక మృతి

చంద్రగిరి గ్రామీణ: ఎ.రంగంపేట సమీపంలో రోడ్డు దాటుతున్న ఓ బాలికను ఆర్టీసీ బస్సు ఢీకొంది. పోలీసుల సమాచారం మేరకు.. తిరుపతి నుంచి మదనపల్లికి వెళ్తున్న అలిపిరి డిపో ఎలక్ట్రికల్ బస్సు ఎ.రంగంపేట సమీపంలోకి రాగానే రోడ్డు దాటుతున్న సంధ్య (14)ను ఢీకొంది. తీవ్రంగా గాయపడిన బాలికను బంధువులు ఆటోలో తిరుపతి రుయాకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలపడంతో మెరుగైన వైద్యం కోసం వేలూరు సీఎంసీకి ప్రైవేటు అంబులెన్స్‌లో తరలించారు. ఆసుపత్రికి చేరేలోపు సంధ్య మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గంట సమయం వేచి చూసినప్పటికీ 108 రాకపోవడంపై గ్రామస్థులు విమర్శలు వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని జాలూర్ జిల్లా నుంచి బతుకుదెరువు కోసం నలుగురు కుటుంబ సభ్యులు వచ్చి ఎ.రంగంపేటలో ఉంటున్నారు. పానీపూరి బండితో వచ్చే రోజువారీ సంపాదనతో జీవనం సాగించేవారు. వ్యక్తిగత పనులపై బందార్లపల్లి వైపు బాలిక వెళ్తుండగా ఘటన జరిగింది.



సంధ్య (పాతచిత్రం)

తిరుపతి
•తిరుపతి •చంద్రగిరి

ఉత్సాహంగా మోహన్ మంత్ర

చంద్రగిరి (గ్రామీణ): మోహన్‌బాబు యూనివర్సిటీలో జరుగుతున్న మోహన్ మంత్ర కార్యక్రమం రెండో రోజు ఉత్సాహంగా.. ఉత్సాహంగా సాగింది. కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులతో ప్రో ఛాన్స్‌లర్ మంచు విష్ణు సందడి చేశారు. రోబోవార్, ట్రివిటి ట్రీట్, సెల్ఫ్ క్వెస్ట్, మీమ్ ఛాలెంజ్ వంటి వింత ఆటలు ఆకట్టుకున్నాయి.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఎస్.కల్గాన్కర్, చెన్నై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఛైర్మన్ గోవిందరాజన్, తితిదే మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం, ఏపీ ఎక్సైజ్ కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా, మాజీ జేఈవో బాలసుబ్రహ్మణ్యం, జెట్టి, ఎమ్మెల్యేలు కె.రామకృష్ణ, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, గురజాల జగన్‌మోహన్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, సినీనటుడు సప్తగిరి దర్శించుకున్నారు.

తుడా పరిపాలనాధికారిపై వేటు

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) పరిపాలనాధికారి గుణశేఖర్‌రెడ్డిని ఆయన మాతృ సంస్థ అయిన పంచాయతీరాజ్ శాఖకు సరెండర్ చేశారు. తుడాలో పనిచేసే ఉద్యోగులు, పొరుగుసేవల సిబ్బందితో ఆయన వ్యవహరిస్తున్న తీరుపై అనేక ఆరోపణలున్న నేపథ్యంలో సరెండర్ చేసినట్లు సమాచారం. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అప్పటి ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వద్ద అదనపు వ్యక్తిగత కార్యదర్శిగా నియమితులయ్యారు. అనంతరం తుడాలో చేరారు. ఆయన స్థానంలో ఉద్యాన అధికారిణి మాలతికి తాత్కాలికంగా బాధ్యతలు అప్పగించారు.

అఖిలాంతరంగం గోవింద మంత్రం




చంద్రగిరి: తిరుచ్చిపై శ్రీహరి

గోవింద నామస్మరణలు మిన్నంటుతున్నాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాలు భక్తులను ఓలలాడిస్తున్నాయి. శనివారం నిర్వహించిన వాహన సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలను పెద్దఎత్తున భక్తులు వీక్షించారు. మరోవైపు పెరటాసి మాసం మూడోవారం సందర్భంగా భక్తజన తాకిడి ఎక్కువగా కనిపించింది. ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు శ్రీనివాసమంగాపురం, శ్రీవారిమెట్టు పాదాల మండపం వద్ద పిండి దీపారాధనలు చేపట్టారు. మరోవైపు తిరుగిరిని గోవింద నామస్మరణలతో మారుమోగింది.

నేడు శోభరాజ్ కచేరీ: శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఆదివారం స్థానిక అన్నమయ్య మండపంలో పద్మశ్రీ శోభరాజ్ సంగీత కచేరీ జరుగనుంది. సాయంత్రం 5.30-7.30 గంటల వరకు జరిగే కచేరీలో అన్నమయ్య కీర్తనలను ఆలపించనున్నారు.

– తిరుమల, తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే, చంద్రగిరి





● శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో 'ఆర్టీసీ'.. తిరుపతి(ఆర్టీసీ): శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటిరోజు శుక్రవారం ధ్వజరోహణం రోజున 82,957 మంది భక్తులకు ఆర్టీసీ సేవలు అందాయి. తిరుపతి నుంచి తిరుమలకు 1,530 ట్రిప్పులు, తిరుమల నుంచి తిరుపతికి 1,537, మొత్తం 3,067 ట్రిప్పులతో భక్తులను చేరవేశారు.

● భక్తులతో మాట్లాడిన ఈవో శ్యామలరావు.. ఈనాడు-తిరుపతి: వాహన సేవ సమయంలో తితిదే ఈవో శ్యామలరావు గ్యాలరీల్లో ఉన్న భక్తులతో మాట్లాడారు. భక్తులకు అందిస్తున్న వసతులపై వారి అభిప్రాయాలను తీసుకున్నారు. అధికారుల ఏర్పాట్లపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు.


శ్రీవారి పాదాల వద్ద..



అలిపిరిలో సందడి

వారిని 62 ఏళ్ల వరకు కొనసాగనీయండి

● తుడాకు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ(తుడా)లో పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులను 62 ఏళ్లు పూర్తయ్యే వరకు సర్వీసులో కొనసాగించాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు విషయంలో నిబంధనలను ఏమైనా రూపొందించారా లేదా అనే విషయంపై వివరాలు సమర్పించాలని తుడా తరఫు న్యాయవాదికి సూచించింది. విచారణను ఈనెల 28కి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.సుబ్బారెడ్డి ఇటీవల ఈమేరకు ఉత్తర్వులు జారీ చేశారు. 60 ఏళ్లు పూర్తయ్యేనాటికి పదవీ విరమణ చేయాలంటూ తుడా వైస్ ఛైర్మన్ గతేడాది అక్టోబర్‌లో ఇచ్చిన ఉత్తర్వులతోపాటు, తమను విరమణ చేయించేందుకు తీసుకుంటున్న చర్యలను సవాలు చేస్తూ తిరుపతికి చెందిన వై.కృష్ణ శ్రీనివాసులు, మరో ఇద్దరు హైకోర్టును ఆశ్రయించారు. వారి తరఫున సీనియర్ న్యాయవాది ఎన్.సుబ్బారావు, న్యాయవాది ఏఎస్‌కేఎస్ భార్గవ్ వాదనలు వినిపించారు.

వసతులపై ఈవో సమీక్ష

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అందుతున్న సౌకర్యాలపై తితిదే ఈవో జె.శ్యామలరావు.. అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి సమీక్షించారు. శనివారం రాంభగీచా ఎదురుగా ఉన్న బ్రహ్మోత్సవ సెల్‌లో ఈవో మాట్లాడుతూ.. సీఎం నారా చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేసిన అధికారులను అభినందించారు. జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్‌వో శ్రీధర్, సీఈ సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.


అధికారులతో సమీక్షిస్తున్న తితిదే ఈవో జె.శ్యామలరావు తదితరులు

విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించండి

తిరుమల, న్యూస్‌టుడే: బ్రహ్మోత్సవాల్లో బందోబస్తు విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నిబంధనలు పాటించాలని అనంతపురం రేంజీ డీఐజీ షేముషి బాజ్‌పాయి, ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ కంట్రోల్ రూమ్‌లో శ్రీవారి బందోబస్తుకు వచ్చిన అధికారులతో వారు సమీక్షించారు. అదనపు ఎస్పీలు వెంకట్రావు, రవిమనోహరాచారి, రామకృష్ణ, సౌజన్య, తిరుమల డీఎస్పీ విజయ్‌శేఖర్, డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ సుబ్బరాయుడు, చిత్రంలో డీఐజీ షేముషి బాజ్‌పాయి, అదనపు ఎస్పీలు, డీఎస్పీలు

ఆధ్యాత్మిక పుస్తకాల ఆవిష్కరణ

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం చిన్నశేష వాహనసేవలో మూడు ఆధ్యాత్మిక పుస్తకాలను తితిదే ఈవో జె.శ్యామలరావు ఆవిష్కరించారు. ప్రొఫెసర్ ఘనకోటి వేంకటశాస్త్రి రచించిన శ్రీ మద్భాగవతం, వైజ్ఞానిక విశ్లేషణ, డాక్టర్ చిర్రావూరి శివరామకృష్ణ శర్మ రచించిన పురాణాలు-పరిశీలనాంశాలు, ప్రొఫెసర్ ఎం.రాజగోపాలాచారి ఆంగ్లంలో రచించిన ఎటర్నల్ గ్లోరీ ఆఫ్ తిరుమల, వావిలికొలను సుబ్బారావు రచించిన భగవదారాధన విధానము పుస్తకాలను ఆవిష్కరించారు.

సెల్ పాయింట్‌లో రజతోత్సవం, దసరా ఆఫర్లు

విశాఖపట్నం (కార్పొరేషన్), న్యూస్‌టుడే: మొబైల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల రిటైలర్ సెల్‌పాయింట్ ఇండియా లిమిటెడ్ రజతోత్సవం, దసరా పండుగ సందర్భంగా అద్భుతమైన ఆఫర్లు ప్రకటించింది. లక్కీడ్రాలో మోటార్‌బైక్‌లు, మొబైల్‌ఫోన్లు బహుమతులుగా గెలుచుకోవచ్చని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మోహన్‌ప్రసాద్ పాండే తెలిపారు. డెబిట్‌కార్డు, ఈఎంఐ, క్రెడిట్ కార్డు ఈఎంఐలతో సహా వడ్డీలేని సులభమైన పద్ధతిలో చెల్లించే సదుపాయం కల్పించారు. ఒప్పో ఎఫ్ 27 5జి సిరీస్, రెనో 12ప్రో 5జి కొనుగోలుపై రూ.10లక్షల వరకు పొందే అవకాశం, కొన్ని ఎంపిక చేసిన ఉత్పత్తులపై రూ.20వేల వరకు తగ్గింపు, భాగస్వామ్య బ్యాంకుల ద్వారా 10 శాతం వరకు తక్షణ క్యాష్‌బ్యాక్ సదుపాయం, అప్‌గ్రేడ్, మార్పిడి చేయడం ద్వారా రూ.20 వేల వరకు ప్రయోజనం ఉంటుందని తెలిపారు. శ్యామ్‌సంగ్, ఎంఐ, ఎల్‌జి, సోని, వర్ల్‌పూల్, హయర్, ఏస్ వంటి ప్రముఖ బ్రాండ్ల ఉత్పత్తులపై 50శాతం వరకు తగ్గింపు, అన్ని బ్రాండ్ల యాక్సెసరీస్‌పై 60శాతం తగ్గింపు పొందవచ్చని తెలిపారు. సెల్‌పాయింట్ అన్ని రిటైల్ అవుట్‌లెట్లలో, ఆన్‌లైన్ వేదికపై ఆఫర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభం

మహిళా వర్సిటీ(తిరుపతి), న్యూస్‌టుడే: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో), సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను శనివారం శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు రాతపరీక్ష, క్విజ్, స్పేస్ నమూనా పోటీలను నిర్వహించి విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో షార్ శాస్త్రవేత్త మూర్తి, డీన్ కాత్యాయిని పాల్గొన్నారు.


షార్ శాస్త్రవేత్త మూర్తి, డీన్ కాత్యాయిని నుంచి ధ్రువపత్రం అందుకున్న విద్యార్థి వాణీప్రీతం

6 నుంచి మహిళా వర్సిటీకి దసరా సెలవులు

మహిళా వర్సిటీ (తిరుపతి): శ్రీ పద్మావతి మహిళా వర్సిటీకి సోమవారం నుంచి ఈనెల 13 వరకు దసరా సెలవులు ప్రకటిస్తున్నట్లు వర్సిటీ అధికారులు తెలిపారు. 14న తరగతులు పునఃప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

ముగిసిన శిక్షణ

మహిళా వర్సిటీ(తిరుపతి): శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఎంబీఏ విభాగం చివరి సంవత్సరం విద్యార్థినులకు ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్, నాందీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గత నెల 30 నుంచి నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. విద్యార్థినులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

మహిళలు చట్టాలు తెలుసుకోవాలి

చంద్రగిరి, న్యూస్‌టుడే: మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఏపీఎం నాలుగో అదనపు జడ్జి అర్చన పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.


మాట్లాడుతున్న ఏపీఎం నాలుగో అదనపు జడ్జి అర్చన

అమ్మవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని శనివారం రాత్రి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీఎల్‌ఎన్ చక్రవర్తి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.




సీఎం చంద్రబాబుకు శ్రీవారి చిత్రపటం అందిస్తున్న రాజు యాదవ్


చంద్రబాబునాయుడితో హేమాంబరధరరావు, జేబీ శ్రీనివాస్

సీఎంకు వీడ్కోలు

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు తిరుపతి తెదేపా నాయకుడు జె.బి.శ్రీనివాస్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి హేమాంబరధరరావు, తిరుమల తెదేపా అధ్యక్షుడు రాజు యాదవ్ శనివారం వీడ్కోలు పలికారు. తిరుమలలో స్థానికుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళుతూ వినతిపత్రాన్ని అందజేశారు.

దోపిడీ దొంగల అరెస్టు

తిరుపతి (నేరవిభాగం): దారి దోపిడీకి పాల్పడ్డ ఒక నిందితుడి అరెస్టుతోపాటు.. ఇద్దరు బాలురను జువైనల్ హోమ్‌కు పంపినట్లు డీఎస్పీ వెంకటనారాయణ తెలిపారు. శనివారం తిరుపతి పడమర పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. తిరుపతి గ్రాండ్ రిడ్జ్ హోటల్‌లో పనిచేసే పంచం దేబ్‌నాథ్ ఈ నెల 1వ తేదీ గరుడా సర్కిల్ - చెర్లోపల్లి రోడ్డులోని అరవింద్ ఐ హాస్పిటల్ వద్ద ఉండగా.. ముగ్గురు వ్యక్తులు దోపిడీ చేశారని ఫిర్యాదు చేశారు. దీనిపై తిరుపతి పడమర సీఐ రామకృష్ణ కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేశారు. శనివారం ఉదయం గరుడ సర్కిల్ బస్టాండు వద్ద అనుమానాస్పదంగా ఉన్న కరకంబాడి తారకరామానగర్‌కు చెందిన పెనుగొండ వెంకటేష్ (24), మరో ఇద్దరు బాలురను అదుపులోకి తీసుకున్నారు. ఆటో, మోటారు సైకిల్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

శ్రీనివాస సేతు పైనుంచి దూకి యువకుడి ఆత్మహత్య

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: శ్రీనివాస సేతు పైనుంచి దూకి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అలిపిరి ఎస్‌ఐ లోకేష్ వివరాల మేరకు.. మంగళం రోడ్డు నుంచి లీలామహల్ కూడలి మీదుగా అలిపిరి వైపు వెళ్లే శ్రీనివాస సేతు నుంచి.. శనివారం రాత్రి ఓ వ్యక్తి కిందకు దూకారు. రోడ్డుపై కాకుండా పక్కనున్న ఖాళీ స్థలంలో పడ్డారు. తల నుంచి రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఎలాంటి ఆధారాలు లభించలేదు. వయసు 25 - 30 ఏళ్ల మధ్య ఉంటుంది.

● పోలీసు అధికారి దౌర్జన్యం.. తిరుపతి(భవానీనగర్): తాను పోలీసునని, ఎక్కడికి వెళ్లి ఫిర్యాదు చేసినా ఏమీ చేయలేరని బెదిరించి పోలీసు అధికారి సాంబయ్య తన ఇంట్లోని సామాన్లు బయటకు వేసి భూ కబ్జాకు పాల్పడ్డారని చిత్తూరు జిల్లా వడమాలపేట మండలం ఓబీఆర్ కండ్రిగకు కె.విజయ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా న్యాయం జరగలేని.. సీఎం స్పందించి న్యాయం చేయాలని కోరారు.


చంద్రగిరి : గజలక్ష్మిగా మూలస్థానమ్మ


రామచంద్రాపురంలో..


తాతయ్యగుంట గంగమ్మ


అదిపరాశక్తిగా శ్రీపోతులమ్మ


ఎస్వీ గోశాల వద్ద..

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి • సత్యవేడు

మానవత్వం చాటుకున్న ముఖ్యమంత్రి



రేణిగుంట: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి తన బాధను వివరించిన మహిళకు ఆర్థిక సాయం అందించారు. వివరాల్లోకి వెళితే... కుటుంబ పెద్దదిక్కును కోల్పోయిన సుబ్బరత్నమ్మ శనివారం స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ద్వారా చంద్రబాబునాయుడిని కలిసి వినతి పత్రం అందజేశారు. తన భర్త ప్రసాద్ గత ఏడాది ప్రమాదంలో మరణించారని, ఆర్థికంగా తాము తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నామని తెలిపారు. తనకు ఇద్దరు పిల్లలని, ఒకరికి ఆరోగ్యం సరిగ్గాలేదని సహాయం చేసి ఆదుకోవాలని కోరగా కలెక్టర్ వెంకటేశ్వర్ ద్వారా ముఖ్యమంత్రి రూ.50 వేలు చెక్కును అందజేయించారు.

శనిభగవానుడికి విశేష అభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొలువుదీరిన శ్రీశనిభగవానునికి విశేష అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం తిలతైలంతో పాటు విశేష పూజా ద్రవ్యాలతో అభిషేకాలు జరిపారు. ధూప, దీప, నివేదనలు సమర్పించారు. ఈ విశేషోత్సవంలో పాల్గొనేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.



శనిభగవానునికి విశేష అభిషేకాలు నిర్వహిస్తున్న అర్చకులు

అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రజక కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి రజక కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, వైర్స్ కాలనీలోని ఈనాడు ఆఫీసు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. వివాహం కోసం ఎదురు చూస్తున్న వారు వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (6 అక్టోబర్ 2024 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91547 72006 & 80080 02165 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ ఫోన్ నంబర్లకు పంపవచ్చు.



గల్లా అరుణకుమారి స్వీయ చరిత్రతో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, పక్కన మాజీ ఎంపీ గల్లా జయదేవ్

కోయంబత్తూరుకు విమాన సర్వీసు నడపండి

రేణిగుంట, న్యూస్‌టుడే: తిరుపతి నుంచి అనేక మంది భక్తులు, వ్యాపారవేత్తల సౌకర్యార్థం రేణిగుంట నుంచి కోయంబత్తూరుకు విమాన సర్వీసును నడపాలని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడిని మాజీ మంత్రి గల్లా అరుణకుమారి కోరారు. శనివారం సాయంత్రం స్థానిక కరకంబాడీలోని అమరరాజా పరిశ్రమ ఆవరణలోని గల్లా అరుణకుమారి ఇంటికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె తన కుమారుడు గల్లా జయదేవ్ ద్వారా వినతి పత్రం అందజేశారు. కోయంబత్తూరుకు సర్వీసు నడపడం ద్వారా అనేక ఉపయోగాలు ఉన్నాయని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. గల్లా అరుణకుమారి స్వీయ చరిత్ర పుస్తకాన్ని గల్లా జయదేవ్ నుంచి కేంద్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి కొనుగోలు చేశారు. ఈ నగదును పేద విద్యార్థుల చదువులకు ఉపయోగిస్తామని చెప్పడంతో కేంద్రమంత్రి అభినందించారు. కార్యక్రమంలో అమరరాజా పరిశ్రమ చీఫ్ ఆపరేషన్ అధికారి నరసింహానాయుడు, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

8న మెగా ఉద్యోగ మేళా

సత్యవేడు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడాప్, డీఆర్డీఏ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఉషాదేవి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మెగా జాబ్‌మేళాలో శ్రీసిటీకి చెందిన మూడు బహుళ జాతీయ పరిశ్రమలు ముఖాముఖి నిర్వహించనున్నట్లు తెలిపారు. టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లమో, బీటెక్, డిగ్రీ ఉత్తీర్ణత అయిన యువతీ యువకులు అర్హులని తెలిపారు.

కాలువల్లో పేరుకుపోతున్న వ్యర్థాలు

చోద్యం చూస్తున్న అధికారులు

రేణిగుంట, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య పరిరక్షణలో రేణిగుంట పంచాయతీ విఫలమౌతుంది. ఇక్కడికి వచ్చిన పంచాయతీ కార్యదర్శి లేదా ఎన్నికైన పాలకులు ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడంతో కాస్త ఇబ్బందిగా మారుతోంది. ప్రధానంగా కాలువల్లో పేరుకు పోయిన చెత్తను తీయడంలోనూ పూర్తిగా విఫలమయ్యారు. రేణిగుంట పంచాయతీ అనగానే మొదట గుర్తుకు వచ్చేంది నీటి సమస్య, పారిశుద్ధ్యం. గడిచిన ఐదేళ్లు ఈ రెండు సమస్యలు మరింత అధ్వానంగా మారాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్థానిక ఎమ్మెల్యే



రాజరాజేశ్వరి నగర్‌లోని కాలువల్లో వేసిన వ్యర్థాలు

బొజ్జల సుధీర్‌రెడ్డి ఇక్కడ పరిష్కారానికి చర్యలు చేపట్టారు. తన ఎన్నికల ప్రచార సమయంలో పంచాయతీలో పర్యటించిన ఆయన ఒకొక్క విషయాన్ని పరిష్కరిస్తున్నప్పటికీ కొన్నింటిని మాత్రం అధికారులు అలానే వదిలేస్తున్నారు. పారిశుద్ధ్య పరిష్కారానికి మాత్రం చర్యలు చేపట్టడంలేదు. కాలువల్లో మట్టి పేరుకు పోవడంతో సమస్య తీవ్రతరమౌతుంది. ఎక్కడి మురుగు అక్కడేనిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో దోమల ఉత్పత్తి కేంద్రంగా మారుతున్నాయి.

పలు ప్రదేశాల్లో ఇదే పరిస్థితి...

రేణిగుంట పంచాయతీల్లో ఇలాంటి పరిస్థితి ఉన్న కాలువలు చాలానే ఉన్నాయి. ప్రధానంగా జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నుంచి పంచాయతీ కార్యాలయం వరకు ఉన్న కాలువ అధ్వానంగా మారింది. బుగ్గవీధుల్లో అనేక కాలువలు ఇలానే దర్శనమిస్తున్నాయి. మరో పక్క బిస్మిల్లానగర్, రాజరాజేశ్వరి నగర్‌లో డ్రైన్లు పరిస్థితి దారుణంగా మారింది. ఇక్కడ డ్రైన్లో ఉన్న పూడిక తీసిన పాపానా పోలేదు. చెత్త తరలించే వారు రాకపోవడంతో ప్రజలు చెత్తను తీసుకుని వచ్చి కాలువల్లో వేస్తున్నారు.

రెండు రోజుల్లో శుభ్రం చేస్తాం

ఈ సమస్యపై సర్పంచి నాగేశంను వివరణ కోరగా పంచాయతీలో పలు కాలువల్లో ఈ సమస్య ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, రెండు మూడు రోజుల్లో అన్నింటిని శుభ్రం చేయిస్తానని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

న్యూస్‌టుడే, వరదయ్యపాళెం

సమస్య: వీకేఆర్‌వైకాలనీ నుంచి చెరివి మీదగా శ్రీసిటీకి వెళ్లే మార్గంలో రహదారి మధ్యలో బొగడ ఏర్పడింది. దీంతో సత్యవేడు, వరదయ్యపాళెం తదితర మండలాల ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు ప్రమాదాలకు గురవుతున్నారు. **- అజిత్, నాగనందాపురం**

సమాధానం: ఈ మార్గంలో రహదారి మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. రహదారికి వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేపడతాం. **- గిరీష్‌బాబు, ఏఈ, ఆర్‌అండ్‌బీ**

న్యూస్‌టుడే, నారాయణవనం

సమస్య: వెంకటకృష్ణపాలెం పంచాయతీ ఎస్సీ కాలనీలో మురుగునీటి కాలువ అధ్వానంగా మారింది. బురద తొలగించక పోవడంతో ఎక్కడి మురుగు అక్కడే నిలిచిన దోమల బెడదతో అనారోగ్యానికి గురవుతున్నాం. **- రమేష్, స్థానికుడు**

సమాధానం: ఎస్సీ కాలనీలోని మురుగునీటి కాలువలో నిలిచిన బురదను వెంటనే తొలగించి పారిశుద్ధ్య చర్యలు తీసుకుంటాం. **- గుణశేఖర్, ఇన్‌ఛార్జి ఎంపీడీవో**

న్యూస్‌టుడే, తొట్టంబేడు

సమస్య: మండలంలోని రామచంద్రాపురం రహదారి పక్కన చెత్త నిల్వలు పేరుకున్నాయి. దీంతో గ్రామస్థులతో పాటు అటువైపుగా రాకపోకలు సాగించే ప్రయాణికులు దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు చెత్త నిల్వలు తొలగించాలి. **– ప్రభావతి, స్థానికురాలు**

సమాధానం: వెంటనే పారిశుద్ధ్య కార్మికులతో పేరుకున్న చెత్త నిల్వలను తొలగిస్తాం. **– తరుణాక్షిరెడ్డి, ఈవోపీఆర్డీ**

న్యూస్‌టుడే, కేవీబీపురం

సమస్య: శ్రీకాళహస్తి-పిచ్చాటూరు ప్రధానమార్గం నుంచి రాయపేడు చేరుకునే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలుఏపుగా పెరిగాయి. దీంతో వాహన చోదకులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. **– గురవయ్య, స్థానికుడు**

సమాధానం: పిచ్చిమొక్కలను తొలగించి ప్రమాదాలను నివారించేలా చర్యలు తీసుకుంటాం. **– బాలాజీ, సర్పంచి**

పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మకు భాజపా నేతలు ఘనంగా స్వాగతించారు. నెల్లూరు నుంచి తిరుపతికి వెళ్తున్న ఆయనకు పట్టణంలోని ఏపీసీడ్స్ కూడలిలో శనివారం రాత్రి పుష్పమాలికలతో ఘన స్వాగతం పలికారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం భారీ పరిశ్రమలకు ఎంతో అనుకూలమైందని, పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం కల్పించాలని కోల ఆనంద్ కోరారు. శ్రీకాళహస్తీశ్వరుని తీర్థ ప్రసాదాలను అందజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, కోల ఆనంద్‌లు ఇద్దరు మంత్రితో కలిసి వెళ్లారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చంద్రప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండ్రిగ ఉమ, నేతలు సుబ్రహ్మణ్యంరెడ్డి, గోవర్దన్, ఉమాసింగ్, గోపాల్, వెంకటేశ్వర్లు, మునెయ్య, ఈశ్వర్‌రెడ్డి, అమర్నాథ్, పోలయ్య, ఢిల్లీకుమార్, రామకృష్ణారెడ్డి, భరత్‌కుమార్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మకు స్వాగతం పలుకుతున్న భాజపా నేతలు

ముక్కంటి సేవలో ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి ఆర్డీవోగా నియమితులైన భానుప్రకాష్‌రెడ్డి శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన ఆయనకు శనివారం ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనానంతరం ఆలయం తరఫున స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు.

7 నుంచి గుడిమల్లం ఆలయ దర్శన ప్యాకేజీ

తిరుపతి(నగరపాలిక): ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 7 నుంచి గుడిమల్లం ఆలయ దర్శన ప్యాకేజీ ప్రారంభిస్తున్నట్లు పర్యాటకశాఖ డివిజనల్ మేనేజర్ ఎం.గిరిధర్‌రెడ్డి తెలిపారు. తిరుపతి నుంచి పర్యాటకశాఖ వాహనాలు బయలుదేరి తిరుచానూరులో అలివేలు మంగమ్మ దర్శనం చేసుకుని అత్యంత పురాతనమైన శివాలయమైన గుడిమల్లం పరశురామేశ్వర స్వామి ఆలయం దర్శించుకునేలా ప్యాకేజీ రూపొందించినట్లు ఆయన వివరించారు.

శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న తెలంగాణ డీజీపీ

శ్రీకాళహస్తి: తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేంద్రర్ శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో దర్శనార్థం వచ్చిన వీరికి ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆజాద్ దగ్గరుండి దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. స్వామి, అమ్మవార్ల దర్శనం పూర్తయ్యాక వేదపండితుల వేదాశీర్వాదం అయ్యాక ఆలయం తరపున తీర్థ ప్రసాదాలు అందజేశారు.

విద్యార్థుల మహదానందం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి దర్శనంతో విద్యార్థులు మహదానందాన్ని పొందారు. కడప జిల్లా కలెక్టర్ చొరవతో అక్కడి వివిధ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 560 మంది విద్యార్థులు శనివారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం వచ్చారు. పట్టణానికి శుక్రవారం రాత్రి చేరుకున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, డీఈవో శేఖర్ ఆదేశాల మేరకు ఎంఈవోలు భోజన, బస ఏర్పాట్లు కల్పించారు. అనంతరం శనివారం వేకువజామున ముక్కంటి ఆలయంలో దర్శనం చేయించి పంపారు. దర్శనార్థం వచ్చిన విద్యార్థులకు ముక్కంటి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన వసతి కల్పించడం పట్ల ఎంఈవో బాలయ్యలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



విద్యార్థులకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టి దర్శనానికి అనుమతిస్తున్న అధికారులు

మురుగు తొలగింపు

స్పందనకు వందనం

సత్యవేడు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని పలు వీధుల్లో మురుగుతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. 12వ వార్డులో రోడ్లపై పారుతున్న మురుగును తొలగించారు. 'మురుగుతో బేజారు' శీర్షికతో ఈ నెల 2తేదీన ఈనాడులో సమస్య ప్రచరితమైంది. స్పందించిన పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య కార్మికులతో మురుగును తొలగించి, పలు ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లించారు.



గుడిమల్లంలో..



చిందేపల్లిలో..



వరదయ్యపాళెంలో..



నాగలాపురంలో..



సత్యవేడులో..



నారాయణవనంలో..



నారాయణవనంలో రాజరాజేశ్వరిగా..



తొట్టంబేడులో..

ఆదిశక్తివమ్మా.. అనుగ్రహించరావమ్మా

శరన్నవ రాత్రి వార్షికోత్సవాల సందర్భంగా శక్తి ఆలయాల్లో విశేష పూజలు జరిపారు. దసరా ఉత్సవాల్లో మూడో రోజున శక్తి ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ముక్కంటి ఆలయానికి అనుబంధంగా ఉన్న కనకాచలంపై అమ్మవారికి విశేష అభిషేకాలు పూర్తయ్యాక ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. ముత్యాలమ్మ, శీతలాంబ, చాముండేశ్వరి, పొన్నాలమ్మ, నల్లగంగమ్మ, ఓంశక్తి, పెద్దగంగమ్మలతో పాటు ఆర్య వైశ్యుల ఆరాధ్యదైవమైన శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు చేపట్టారు.

– న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి



శ్రీకాళహస్తి: ముత్యాలమ్మకు అలంకరణలు



శ్రీకాళహస్తి: చంద్రఘంటా దేవిగా..

గాయత్రిదేవిగా ఆదిపరాశక్తి

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఏర్పేడు, శ్రీకాళహస్తి మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో శరన్నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గుడిమల్లం శ్రీపరశురామేశ్వరస్వామి ఆలయంలో శ్రీఆనందవల్లీదేవి శ్రీగాయత్రిదేవిగా, మర్రిమంద్రలోని శ్రీమాతాసేవా ఆశ్రమంలో శ్రీ పార్వతీదేవి శ్రీఅన్నపూర్ణాదేవిగా, చిందేపల్లిలో శ్రీపార్వతీదేవి గాయత్రీదేవిగా దర్శనమిచ్చారు. శ్రీకాళహస్తి మండలంలోని వేడాం, బొక్కసంపాళెంలోని ఆలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేపట్టారు. ● **వరదయ్యపాళెం:** శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మండలంలోని అంబూరులోని కామాక్షిదేవీ ఆలయంలో శనివారం అమ్మవారు అన్నపూర్ణదేవి అవతారంలో కొలువైయ్యారు. వరదయ్యపాళెంలోని శ్రీచెంగాళమ్మపరమేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారు గాయత్రీదేవిగా కొలువై భక్తులకు దర్శనం కల్పించారు. ● **నాగలాపురం:** సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మరగదాంబికాదేవి మీనాక్షిదేవి అలంకరణలో శనివారం భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. ఏర్పాట్లను ఆలయ ఈవో లత పర్యవేక్షించారు. ● **సత్యవేడు:** స్థానిక కల్యాణ వీరభద్ర స్వామి దేవాలయంలో సర్వమంగళాదేవిని కూరగాయలతో అలంకరించి అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనం కల్పించారు. ● **నారాయణవనం:** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం కైలాసకోనలోని శ్రీకామాక్షమ్మ గాయత్రాదేవి, సముదాయంలోని శ్రీఅవనాక్షమ్మ పార్వతీమాత, నారాయణవనంలోని శ్రీ ద్రౌపదీదేవి రాజరాజేశ్వరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ● **తొట్టంబేడు:** శ్రీకాళహస్తీశ్వరాలయ అనుబంధ ఆలయమైన శ్రీ బంగారమ్మ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని అమ్మవారు శ్రీఅన్నపూర్ణేశ్వరిగా భక్తులకు దర్శనమిచ్చారు.

ఏర్పేడు ఎంపీడీవోగా సౌభాగ్యం



బాధ్యతలు స్వీకరిస్తున్న సౌభాగ్యం

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఏర్పేడు ఎంపీడీవోగా సౌభాగ్యం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో గిడ్డయ్య చిన్నగొట్టిగల్లుకి బదిలీ కాగా కడప జిల్లా నందలూరులో పని చేస్తున్న సౌభాగ్యం ఏర్పేడుకు వచ్చారు. శనివారం ఆమె బాధ్యతలు చేపట్టడంతో పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికి అభినందించారు. మండలంలో నెలకొన్న సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎంపీడీవో హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రికి ఘన వీడ్కోలు

రేణిగుంట: సీఎం నారా చంద్రబాబునాయుడికి రేణిగుంట విమానాశ్రయంలో ఘనవీడ్కోలు లభించాయి. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించేందుకు శుక్రవారం వచ్చిన ఆయన శనివారం ఇక్కడి నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి వెళ్లారు. విమానాశ్రయంలో ఆయనకు కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, కలెక్టర్ వెంకటేశ్వర్, అనంతపురం రేంజ్ డీఐజీ షిమోషి బాజ్‌పాయి, ఎస్పీ సుబ్బరాయుడు, జేసీ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ మౌర్య, డీఆర్వో పెంచల కిషోర్, మాజీ ఎంపీ గల్లా జయదేవ్, ఎమ్మెల్యేలు అమర్‌నాథ్‌రెడ్డి, బొజ్జల సుధీర్‌రెడ్డి, గాలి భానుప్రకాష్, మురళి, శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యేలు సుగుణమ్మ, వరప్రసాద్ తదితరులు వీడ్కోలు పలికారు. అంతకుముందు ముఖ్యమంత్రి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.



ముఖ్యమంత్రికి వీడ్కోలు పలుకుతున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, పక్కన గల్లా జయదేవ్

నాణ్యమైన సేవలకు చిరునామా తపాలా కార్యాలయాలు

నాగలాపురం, న్యూస్‌టుడే: నాణ్యమైన సేవలకు చిరునామాగా తపాలా కార్యాలయాలు పని చేస్తున్నాయని పుత్తూరు డివిజన్ పోస్టర్ ఇన్‌స్పెక్టర్ సతీష్ పేర్కొన్నారు. నాగలాపురంలో తపాలా శాఖ వారోత్సవాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులకు తపాలా ఖాతాలు, తపాలా బీమాలపై అవగాహన కల్పించి ఖాతాలను ప్రారంభించారు. తపాలా శాఖ తరపున శ్రీసిటీలో ఈ నెల 10వ తేదీన ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని తపాలా కార్యాలయాల్లో ఈ నెల 11వ తేదీన తపాలా ఖాతాలు, తపాలా బీమా శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలందరూ తపాలా కార్యాలయాల్లో ఖాతాలను ప్రారంభించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెయిల్ ఓవర్సీయర్ బొల్లు మురళి, ఎంజీ రాహుల్‌లు పాల్గొన్నారు.

తేనె కోసం వెళ్లి మృతి

శ్రీకాళహస్తిగ్రామీణం(ఏర్పేడు), న్యూస్‌టుడే: తేనెతీసేందుకు వెళ్లిన యువకుడు అదుపుతప్పి బావిలోపడి మృతి చెందిన ఘటన శ్రీకాళహస్తి మండలంలోని ఊరందూరు పంచాయతీలో చోటు చేసుకుంది. గ్రామీణ సీఐ రవినాయక్ కథనం మేరకు.. ముళ్లపూడి ఎస్టీ కాలనీకి చెందిన వెంకటరమణ(34) కాలనీకి సమీపంలోని ఓ చెట్టుపై ఉన్న తేనెను తీసుకునేందుకు మూడు రోజుల కిందట వెళ్లాడు. అయితే అప్పటి నుంచి కనిపించక పోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఆచూకీ లభించలేదు. శనివారం బావిలో మృతదేహం ఉండటంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా తేనెతీసే క్రమంలో అదుపుతప్పి కింద ఉన్నబావిలోని మెట్టుపై పడి మృతి చెంది ఉంటాడని నిర్ధారించాం. దీనిపై కేసు నమోదు చేసి పంచనామా నిమిత్తం మృతదేహాన్ని శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు.

అందానికి అందలం
ఆర్థిక ప్రగతితో ఆదర్శనీయం

శ్రీకాళహస్తిగ్రామీణం(ఏర్పేడు), న్యూస్‌టుడే: ఏర్పేడు మండలంలోని పాపానాయుడుపేట రాష్ట్రీయ సేవాసంస్థ ఆధ్వర్యంలో మహిళలు ఉచితంగా బ్యూటీషియన్‌పై శిక్షణ పొందుతూ స్వయం ఉపాధితో సత్ఫలితాలు సాధిస్తున్నారు. మహిళా సంఘాల సభ్యులు పొదుపు సూత్రాలను పాటించడంతో పాటు స్వయం ఉపాధిపై దృష్టి సారిస్తూ ఆర్థిక ప్రగతిలో మహరాణుల్లా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటి వరకు వందల సంఖ్యలో మహిళలు టైలరింగ్, పూసలదండల తయారీ, చిరువ్యాపారులుగా గుర్తింపు పొందగా తాజాగా బ్యూటీషియన్‌లుగా రాణిస్తుండటంతో పలువురి మన్ననలు పొందుతున్నారు.

కాలానుగుణంగా నైపుణాభివృద్ధి

రాస్ స్వచ్ఛంద సంస్థ అవసరమైన సామాగ్రిని వితరణగా అందజేయడంతో పాటు 80 రోజుల పాటు శిక్షణ కల్పిస్తోంది. పేద మహిళలకు బ్యూటీపార్లల్ నిర్వహించేందుకు వీలుగా రుణాల రూపంలో ఆర్థిక సాయం అందజేస్తుండటం గమనార్హం. దీంతో ఇంటి వద్దనే ఉపాధి పొందుతున్న మహిళలు మగవారితో సమానంగా సంపాదిస్తూ కుటుంబాభివృద్ధిలో భాగస్వాములవుతున్నారు.

ఉపయోగకరంగా ఉంది



రాస్ ఆధ్వర్యంలో బ్యూటీషియన్‌పై ఉచితంగా శిక్షణ పొందుతున్నా. అవసరమైన సామాగ్రి వారే అందజేయడంతో తనకు ఎలాంటి ఖర్చులేదు. ఇంటి పనులకు ఇబ్బంది లేకుండా ప్రతిరోజు కొంత సమయం బ్యూటీషియన్‌లో మెలకువలు నేర్చుకుంటున్నా. శిక్షణ పూరైన వెంటనే స్వయంగా బ్యూటీపార్లల్ నిర్వహిస్తా. మరికొందరికి ఉపాధి కల్పిస్తా.

– శ్రావణి, పాపానాయుడుపేట



బ్యూటీషియన్‌లో శిక్షణ పొందుతున్న మహిళలు

మహిళలు మెచ్చిన రంగం



మహిళలందరికీ ఇష్టమైనది బ్యూటీషియన్ కోర్సు. దీంతో అధిక సంఖ్యలో మహిళలు శిక్షణ పొందేందుకు ఆసక్తి చూపుతున్నారు. బ్యూటీషియన్‌లోని అన్ని విభాగాల్లో నైపుణ్యం సాధించేలా తరగతులు నిర్వహిస్తున్నాం. ఒక్కో బ్యాచ్‌లో 25మందికి శిక్షణ కల్పిస్తున్నాం. ప్రస్తుత్తం మొదటి బ్యాచ్ పూర్తి కావడంతో రెండో బ్యాచ్‌కి శిక్షణ ఇస్తున్నాం. ఇదేరీతిలో రాస్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో మహిళలకు శిక్షణ కల్పించేందుకు చర్యలు చేపట్టాం.

– హేమలత, ట్రైనర్

చంద్రబాబును కలిసిన యుగంధర్‌రెడ్డి

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: తిరుమల పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును మండల తెదేపా అధ్యక్షులు యుగంధర్‌రెడ్డి శనివారం తిరుపతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. మండల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సత్యవేడు సమితి అధ్యక్షుడిగా ఉన్న యుగంధర్‌రెడ్డి తండ్రి పి.శ్రీనివాసులురెడ్డితో తనకుగల సంబంధాలను ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను ఈ సందర్భంగా ఆయన ఆరా తీశారు.

చట్టాలపై అవగాహన అవసరం

శ్రీకాళహస్తిగ్రామీణం(ఏర్పేడు), న్యూస్‌టుడే: మహిళలకు చట్టాలపై అవగాహన అవసరమని న్యాయవాది రాజేశ్వరరావు తెలిపారు. శనివారం శ్రీకాళహస్తి, ఏర్పేడు మండల పరిషత్ కార్యాలయాల్లో మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించి విధాన్ సే సమాధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణ, స్వేచ్ఛకు ప్రవేశ పెట్టిన చట్టాలను వినియోగించుకోవాలని కోరారు. మహిళల అక్రమ రవాణాను నియంత్రించేందుకు కలిసికట్టుగా ఉద్యమించాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ప్రజ్ఞశ్రీ, రాజేష్, శ్రీరామ్, ఏపీఎం కోమలాదేవి పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుపై దృష్టి చూపాలి

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: రైతులు చిరుధాన్యాల సాగుపై దృష్టి చూపాలని ఇక్రిశాట్ శాస్త్రవేత్త, చిరుధాన్యాల ప్రత్యేక నిపుణులు రమేష్ సూచించారు. రైతు ఉత్పత్తి దారుల సమాఖ్య ఆధ్వర్యంలో ఇటీవల పంపిణీ చేసిన సజ్జ విత్తనాలతో రైతులు సాగు చేస్తున్న పంటను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత జనాభాలో అధిక శాతం పోషకాహార లోపంతో బాధపడుతున్నారన్నారు. చిరుధాన్యాలైన సజ్జలు, రాగులు, జొన్నలు, కొర్రలు వంటివి తీసకోవడం ద్వారా పోషకాహార లోపాన్ని అధిగమించవచ్చన్నారు. చిరుధాన్యాల సాగుపై అవసరమైన శిక్షణ, సలహాలు జాతీయ జీవనోపాదుల మిషన్‌ద్వారా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్‌పీవో ఏపీఎం ద్రాక్షాయణి, మండల ఏపీఎం మునెయ్య, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో నిమ్మ ధరలు



మొదటి రకం: కేజీ రూ. 60 నుంచి రూ. 85 వరకు

రెండో రకం: కిలో రూ. 45 నుంచి రూ. 60 వరకు

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్	123
లేయర్	115
బ్రాయిలర్స్	224
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	246
లేయర్ మాంసం	195

తపాలా ఉద్యోగుల నిరసన

కోట, న్యూస్‌టుడే: కోట, విద్యానగర్ తపాలా కార్యాలయాల వద్ద గ్రామీణ తపాలా ఉద్యోగులు పనిభారం తగ్గించాలని కోరుతూ మూడో రోజు శనివారం నల్లబ్యాడ్జిలు ధరించి విధులకు హాజరయ్యారు.

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

కాలగంధమ్మ విగ్రహ ప్రతిష్ఠ

బాలాయపల్లి, న్యూస్‌టుడే: కాలగండ గ్రామంలో శనివారం గ్రామ దేవత కాలగండమ్మ విగ్రహ ప్రతిష్ఠ చేశారు. గ్రామస్థులు నూతన ఆలయాన్ని నిర్మించి రెండు రోజులుగా ప్రతిష్ఠ వేడుకలు నిర్వహించారు.



ప్రసన్న వేంకన్న కల్యాణం

వాకాడు : ముట్టెంబాక గ్రామంలోని శ్రీపద్మావతి సమేత శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామి అమ్మవార్ల కల్యాణం కమనీయంగా జరిగింది. ఉభయకర్తలుగా సర్పంచి నల్లారెడ్డి అనిల్ రెడ్డి, ఉష దంపతులు, నల్లారెడ్డి మధుసూదన్‌రెడ్డి శ్రీలత దంపతులు వ్యవహరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి సులోచనరాణి

మహిళలు చట్టాలు తెలుసుకోవాలి

గూడూరు పట్టణం : మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి సులోచనరాణి తెలిపారు. గూడూరు పట్టణంలోని డీఆర్‌డబ్ల్యూ కళాశాలలో మహిళలకు శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయవాదులు భాగ్యలక్ష్మి, మహబూబ్‌బాషా, కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు, వైస్‌ప్రిన్సిపల్ గాయత్రి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

● **వెంకటగిరి :** పట్టణంలోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జూనియర్ సివిల్ న్యాయమూర్తి అనూష చట్టాలపై అవగాహన కల్పించారు. సీఐ వెంకటరమణ, ఎస్సై సుబ్బారావు, ఐసీడీఎస్ అధికారిణి షంషాద్‌బేగం పాల్గొన్నారు.

పక్కాగా ఈ-పంట నమోదు

నాయుడుపేట, న్యూస్‌టుడే: పంట నమోదు వివరాలు పక్కాగా నమోదు చేయాలని ఆర్డీవో ఇ.కిరణ్మయి అధికారులకు సూచించారు. శనివారం నాయుడుపేట మండలం తుమ్మూరు, అన్నమేడు రెవెన్యూ పరిధిలో ఈ-పంట నమోదు తనిఖీ చేశారు. వ్యవసాయాధికారి గణేష్, తహసీల్దారు గీతావాణి ఉన్నారు.

ఉద్యోగుల రాక.. పోక..
ఎవరికి ఎరుక

● మండల పరిషత్‌లో అటెండరే దిక్కు

● పురపాలిక, తహసీల్దార్ కార్యాలయంలోనూ అంతే



పురపాలిక కార్యాలయంలో సిబ్బంది లేక ఖాళీగా కుర్చీలు



బోర్డులేని డీఎల్‌పీవో కార్యాలయం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: డివిజన్ కేంద్రమైన సూళ్లూరుపేటలోని ప్రభుత్వ కార్యాలయాలకు ఉద్యోగులు ఎపుడు వస్తున్నారో.. వెళ్తున్నారో.. తెలియడం లేదు. పలువురు ఉద్యోగులు విధులకు రాకుండానే క్యాంపుల్లో ఉన్నట్లు దస్త్రాల్లో నమోదు చేసి డుమ్మా కొడుతున్నారు. దాంతో కార్యాలయాలకు వివిధ పనులపై వచ్చే వారు ఉద్యోగులు, అధికారుల్లేక అవస్థలు పడుతున్నారు.

సూళ్లూరుపేటలో ప్రభుత్వ కార్యాలయాలు 25 వరకు ఉన్నాయి. వీటిల్లో ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదు. ఇష్టానుసారంగా విధులకు వచ్చి వెళ్తున్నారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో పలువురు ఉద్యోగులు కొలువుల్లో చేరారు. వారు సైతం సక్రమంగా విధులకు హాజరు కావడం లేదు. అందరూ ఉదయం 10.45 గంటలపైనే విధులకు హాజరవుతున్నారు. మరికొందరు పినాకినీ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చి మళ్లీ అదే రైలుబండి చెన్నై నుంచి వస్తే అందులోనే వెళ్తున్నారు. దాంతో సకాలంలో పనులు కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

క్షేత్రస్థాయిలో ఇదీ పరిస్థితి

● సూళ్లూరుపేట పురపాలక కార్యాలయంలో ఎంతమంది ఉద్యోగులు ఉన్నారో.. ఎప్పుడొస్తున్నారో తెలియని పరిస్థితి. కనీసం పుర ఛైర్మన్‌కు కూడా తెలియడం లేదు. కార్యాలయంలోని రెవెన్యూ అధికారి ఆలస్యంగా విధులకు రావడం అలవాటైపోయింది. ఆయన ఉదయం 10.50 గంటలకు విధులకు వచ్చి, హాజరు పుస్తకంలో సంతకాలు చేశారు. కార్యాలయంలోని జూనియర్, సీనియర్ సహాయకులు కూడా సమయపాలనను పాటించడం లేదు.

● మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కేవలం అటెండర్ మాత్రమే ఉన్నారు. ఇక్కడ ఉన్న ఎంపీడీవో పెళ్లకూరుకు బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో ఇంకా ఎవర్నీ నియమించలేదు. ఏవోతో పాటు, మిగిలిన ఉద్యోగులు కార్యాలయంలో లేరు. అటెండరు మాత్రమే కనిపించారు. ఇక్కడకు వివిధ పనులపై వచ్చిన వారికి అటెండరే సమాధానం చెప్పి పంపుతూ వచ్చారు. ఇక్కడ ఉద్యోగులు కూడా సమయానికి రావడం లేదు.

● తహసీల్దార్ గూడూరు నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. ఆయన రోజూ ఆలస్యంగా 11.30 గంటలకు కార్యాలయానికి వస్తుంటారు. ఇదే బాటలో ఉద్యోగులు ఉన్నారు.

● మండల పరిషత్ ఆవరణలో డీఎల్‌పీవో కార్యాలయం ఉంది. కార్యాలయాన్ని తెలిపే ఎలాంటి బోర్డును ఏర్పాటు చేయలేదు. ఏం కార్యాలయమో తెలియని పరిస్థితి.

● సూళ్లూరుపేటలో ఉండాల్సిన డీఎల్‌డీవో కార్యాలయం నాయుడుపేటలో ఏర్పాటు చేశారు. జిల్లాల పునర్విభజన నేపథ్యంలో 9 మండలాల వారికి అందుబాటులో ఉండేలా ఆర్డీవో కార్యాలయాన్ని సూళ్లూరుపేటలో ఏర్పాటు చేశారు. డీఎల్‌డీవో కార్యాలయం కూడా 9 మండలాలకు చెందినదే. అయితే దానిని నాయుడుపేటలో నిర్వహిస్తున్నారు.

● ఆర్డీవో కార్యాలయంలోనూ పలువురు ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదు.

● సూళ్లూరుపేటలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలోనూ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించడం లేదు.

● ఇదే పరిస్థితి మరికొన్ని కార్యాలయాల్లో నెలకొంది. వీటన్నింటిపై ఉన్నతాధికారులు స్పందించి, ప్రజలకు అందుబాటులో ఉద్యోగులు ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు : 85002 02046 | నాయుడుపేట: 80085 73970 | సూళ్లూరుపేట: 96188 78782 | వెంకటగిరి : 80085 73966 | సమయం 10 AM TO 1 PM

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే:

సమస్య: బీసీకాలనీలో సిమెంటు రోడ్డు సరిగా లేక గుంతలమయంగా మారింది. కాల్వలు పూడిక తీయలేదు. దోమలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. **- సంతోష్, స్థానికుడు**

సమాధానం: వీధులు బాగు చేసి కాల్వల్లో పూడిక తీయిస్తాం. **- ఫజుల్లా కమిషనర్**

రోడ్డు మరమ్మతు

కోట, న్యూస్‌టుడే: కోట-శ్యామసుందరాపురం ఆర్.అండ్.బి. రోడ్డుకు కోటమ్మగడికాలనీ సమీపంలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. 'ఈనాడు'లో ఈ నెల 4వ తేదీన 'సరకాని నరకం ఈ రోడ్డు' అనే కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించి మరమ్మతు చేశారు.

పారిశుద్ధ్య చర్యలు

స్పందనకు వందనం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: బజారువీధిలో పారిశుద్ధ్య సిబ్బంది దుమ్మూధూళి లేకుండా శుభ్రం చేస్తున్నారు. ఇటీవల 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా పురపాలక కమిషనర్ ఫజులుల్లా ఈ మేరకు స్పందించారు.

పూడిక తొలగింపు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: ఈ నెల 01వ తేదీన 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు స్పందించారు. గాంధీనగర్‌లో కాలువల్లో పూడిక తొలగించి.. పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.



త్రిపురసుందరిగా కోటలోని కోటమ్మదేవత



గంగన్నపాలెంలో అన్నపూర్ణాదేవిగా ..



చిల్లకూరు: శాకంబరిగా ముత్యాలమ్మ



తడ: వాటంబేడులో గాయత్రిదేవిగా అమ్మణ్ని



నాయుడుపేటలో గాయత్రి దేవిగా ముకాంబికా..



వెంకటగిరి: రాజరాజేశ్వరిదేవిగా ముత్యాలమ్మ

లోకమాత.. పాహిమాం.. శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా మూడో రోజు అమ్మవార్లు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద ఎత్తున భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. - న్యూస్‌టుడే బృందం



అన్నదానం చేస్తున్న వ్యాపారులు, స్థానికులు

అన్న క్యాంటీన్‌లో అన్నదానం

నాయుడుపేట పట్టణం : స్థానిక అన్న క్యాంటీన్‌లో శనివారం వ్యాపారి, సాయిబాబా ఆలయ కమిటీ సభ్యుడు పూనాటి తిరుమలనాయుడు పుట్టినరోజు కావడంతో అన్నదానం చేశారు. సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ఛిద్రం.. జర భద్రం

చిల్లకూరు : వరగలి పంచాయతీ పరిధిలో ర.భ.రోడ్డు ఛిద్రంగా మారింది. గ్రామానికి సమీపాన ఉన్న పరిశ్రమలకు చెందిన వ్యర్థాలను తరలించే వాహన రాకపోకల ధాటికి ధ్వంసమైంది. అడుగుకో గుంత ఉండటంతో ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. వర్షానికి గుంతల్లో నీరు చేరి ప్రమాదభరితంగా ఉంది. రోడ్డుపై గుంతలను పూడ్చాలని, తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని రోడ్డుపై గుంతలను పూడ్చాలని స్థానికులు అభ్యర్థిస్తున్నారు.



మెరుగైన వసతులు కల్పించండి

దొరవారిసత్రం : నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రానికి విచ్చేసే సందర్శకులకు మెరుగైన వసతులు కల్పించాలని సూళ్లూరుపేట వన్య ప్రాణి విభాగం డీఎఫ్‌వో హారిక అన్నారు. శనివారం స్థానిక రేంజ్ అధికారిణి సౌజన్యతో కలిసి పక్షుల కేంద్రాన్ని సందర్శించారు. పక్షుల కేంద్రంలో ప్లాస్టిక్ వినియోగం లేకుండా చూడాలని, సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. పులికాట్ రేంజ్ అధికారి నరసింహరావు, ఎఫ్ఎస్‌వో బాలయ్య పాల్గొన్నారు.

రోగులకు అన్నదానం

నాయుడుపేట పట్టణం : సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద రోగులకు శనివారం అమ్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పావులూరు పద్మ అన్నదానం చేశారు. తడ కండ్రిగకు చెందిన శ్రీకృష్ణ ఫౌండేషన్ తరఫున నిరాశ్రయులకు ఆహార పొట్లాలు అందించారు.



ఉపాధ్యాయులను సత్కరించిన రోటరీ క్లబ్ సభ్యులు

ఉపాధ్యాయులకు సత్కారం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట విశ్రాంత ఉద్యోగుల భవనంలో శనివారం ఉపాధ్యాయుల్ని రోటరీ క్లబ్ సభ్యులు సన్మానించారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని నాయుడుపేట, వాకాడు, దొరవారిసత్రం, ఓజిలి, పెళ్లకూరు, చిట్టమూరు, కోట మండలాల్లో పని చేసే ఉపాధ్యాయులు భువనేశ్వరి, పద్మజ, విజయ, నాగరాజు, చెంగమ్మ, రమేష్, గ్రేష్‌లను సన్మానించారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు పెసల జయరాజగోపాల్, ఎంఈవో మునిరత్నం, శంకరయ్య, వెంకటప్రసాద్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

● నాయుడుపేట బజారువీధిలో వ్యాపారి ప్రభాకర్, స్థానికులు కలిసి విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు, రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత మల్లిశెట్టి శివప్రసాద్‌ను సన్మానించారు.

రేపు రాష్ట్ర కమిషన్ సభ్యుడి రాక

తడ, న్యూస్‌టుడే: రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు శంకర్ నాయక్ సోమవారం తడకు రానున్నారు. తడ పంచాయతీ పరిధిలోని శ్రీలక్ష్మి ఎస్టీకాలనీలో ఆయన పర్యటించనున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో విజయ్ కుమార్ తెలిపారు

ఏచూరి బాటలో నడుద్దాం

నాయుడుపేట పట్టణం : దేశం కోసం తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసిన సీపీఎం పితామహులు సీతారాం ఏచూరి అడుగు జాడల్లో నడుద్దామని తెదేపా నాయకులు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఎస్.విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. నాయుడుపేట సీఐటీయూ కార్యాలయంలో శనివారం సీతారాం ఏచూరి సంతాప సభ జరిగింది. సీపీఎం జిల్లా నాయకులు ముకుంద, జిల్లా కార్యదర్శి నాగరాజు, తెదేపా నాయకులు చంద్రారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సుబ్బారావు, శ్యామలమ్మ, సుజాత మహేష్, కార్మికులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ.. గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని కల్యాణ వీరభద్రస్వామి దేవస్థానంలో ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్‌వీల్ క్లబ్ సహకారంతో రెడ్‌సంస్థ ఆధ్వర్యంలో జయజ్యోతి దాతృత్వంతో దివ్యాంగులకు నిత్యావసరాలను శనివారం పంపిణీ చేశారు. ఆంధ్ర మహిళా మండలి గౌరవాధ్యక్షురాలు రోహిణి, ప్రతినిధులు తనూజరెడ్డి, అనిత, జమునమ్మ, శశిరేఖ, లక్ష్మి, సంధ్య, సుధీర్, శ్రీధర్, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ అధికారుల బదిలీ.. నాయుడుపేట, న్యూస్‌టుడే: మండల ప్రజా పరిషత్ అధికారిగా సురేష్‌బాబు బాధ్యతలు చేపట్టారు. ఇదే కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ సహాయకులు హరిహరరెడ్డి, జూనియర్ సహాయకులు కె.దయాకర్‌లను నెల్లూరు జిల్లా పరిషత్‌కు బదిలీ చేశారు. ఓజిలి ఎంపీడీవో రజనీకాంత్‌ను నెల్లూరు జిల్లా అల్లూరు ఎంపీడీవోగా బదిలీ చేయగా.. ఎంఈవో శైలజకు ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా బాధ్యతలు అప్పగించారు. ఈవోపీఆర్డీ మోహన్‌ను గూడూరుకు బదిలీ చేయగా.. వీరిస్థానంలో సూళ్లూరుపేట డీఎల్‌పీవో రవీంద్రను నియమించారు.

ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు..

నాయుడుపేట, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ పరిధిలోని పలువురు ఏఈలను పంచాయతీరాజ్‌శాఖ అధికారులు బదిలీలు చేశారు. నాయుడుపేట ఏఈ మనోజ్‌ను పెళ్లకూరు, నెల్లూరు జిల్లా అల్లూరుకు చెందిన రంగస్వామిని నాయుడుపేటకు బదిలీ చేశారు. వాకాడు ఏఈ సూరేష్ చౌదిరిని ఓజిలికి, సూళ్లూరుపేటకు చెందిన ఉమామహేశ్వరిని దొరవారిసత్రం మండలానికి, తడలో ఉన్న భవానిని సూళ్లూరుపేటకు, పెళ్లకూరుకు చెందిన ప్రకాష్‌ను తడ మండలానికి బదిలీ చేశారు.

అవీ.. ఇవీ.. అన్నీ..

సూత్రధారులను వెలికి తీయాలి..

పెళ్లకూరు, న్యూస్‌టుడే: వైష్ణవి డెయిరీ నెయ్యి సరఫరా, దానికి వెనుకున్న సూత్రధారులను వెలికి తీయాలని తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు వేలూరు మురళీకృష్ణారెడ్డి అన్నారు. పెళ్లకూరులో ఆయన మాట్లాడుతూ సామర్థ్యం లేని సంస్థకు నెయ్యి తక్కువ ధరకు సరఫరా చేయడానికి ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. స్వర్ణముఖి ఆనకట్ట ఛైర్మన్ పేరం రమేష్‌నాయుడు, మునీష్‌కుమార్, హరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

భాజపా సభ్యత్వ నమోదు

బాలాయపల్లి, న్యూస్‌టుడే: చిలమనూరు, సంగవరం, మల్లెమాల, కోటంబేడు, మేల్చూరు గ్రామాల్లో శనివారం భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు ప్రసంగిస్తూ ఈ నెల 15 వరకు సాధారణ సభ్యత్వాల నమోదు కొనసాగుతుందని కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు దామా గురుప్రసాద్ నాయుడు, మండల శాఖ అధ్యక్షుడు నీలకంఠం మురళీ పాల్గొన్నారు.

సీతారామాలయ కుంభాభిషేకం

పెళ్లకూరు, న్యూస్‌టుడే: చెంబేడులో నూతనంగా నిర్మించిన సీతారామాలయంలో కుంభాభిషేకం ఘనంగా జరిగింది. శనివారం ఆలయ ప్రాంగణంలో స్వామివార్ల కల్యాణోత్సవం నిర్వహించారు. ఉదయం ఆలయాన్ని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం దర్శించుకున్నారు. తెదేపా నేతలు సంచి కృష్ణయ్య, దామెర్ల ప్రసాద్‌నాయుడు, నిర్వాహకులు చంద్రయ్య, చక్రపాణి, కమలాకర్, మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

పండ్ల సాగుపై దృష్టి పెట్టండి.. వెంకటగిరి, న్యూస్‌టుడే: రైతులు పండ్ల సాగుపై దృష్టి సారించాలని కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం కృషి విజ్ఞాన కేంద్రంలో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమంలో భాగంగా రైతులతో సమావేశం నిర్వహించారు. శాస్త్రవేత్తలు విజయశ్రీ, నాగార్జునరెడ్డి, రాజీవన తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్షల వ్యయం.. ప్రయోజనం శూన్యం

✷ రోడ్లపై ప్రవహిస్తున్న మురుగు ✷ తప్పని అవస్థలు

వెంకటగిరి, న్యూస్‌టుడే: పురపాలిక పరిధిలోని 25 వార్డుల్లో కాలువల్లో మురుగు ప్రవాహం సాఫీగా వెళ్లేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే పురపాలికకు డైరెక్టర్ ఆఫ్ కంట్రీ ప్లానింగ్ ఆధ్వర్యంలో రూ. 38.61 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధుల ద్వారా కాలువలో వ్యర్థాలు, పూడికతీత పనులు, మురుగు కాలువలో ఉన్న తాగునీటి పైపులైన్లు మార్చేందుకు వినియోగించాలి. దాంతో సహ జంగిల్ క్లియరెన్స్ పనులు చేయాలి. ఇందులో కాలువలో పూడికతీత పనులకు రూ. 19.92 లక్షలు కేటాయించారు. దాంతో పట్టణంలోని ప్రధాన కాలువలో పూడికతీత పనులు చేపట్టారు. చిన్నపాటి కాలువలో వ్యర్థాల తొలగింపు చర్యలు సక్రమంగా చేపట్టలేదు. దాంతో మురుగునీరు రోడ్లపైకి ప్రవహిస్తోంది. ఇటీవల జాతర సమయంలో పట్టణంలోని కొన్ని వార్డులో శుభ్రత చర్యలు చేపట్టారు. కొన్ని వార్డులో చేపట్టకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడింది. జాతర సమయంలో వ్యర్థాలను నివాసితులు కాలువలో పడేయడంతో అనేక ప్రాంతాల్లో కాలువల్లో మురుగు పొంగి పొర్లి రోడ్డుపై చేరుతోంది.



దక్షిణపు వీధిలో..

ప్రధాన వీధుల్లోనే ఈ దుస్థితి

పట్టణంలోని ప్రధాన వీధి రాజావీధి, కాశీపేట, దక్షిణపు వీధిలో ఈ పరిస్థితి నెలకొంది. జడ్పీ బాలికోన్నత పాఠశాల ముందు భాగంలోని కాలువలో వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగునీరంతా రోడ్డుపై పారుతోంది. పోలీస్‌స్టేషన్ ముందు మురుగునీరు ప్రవహించడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దాంతో ఈ ప్రాంతవాసులు అవస్థలు పడుతున్నారు. స్టేషన్‌కు వెళ్లే వారు మురుగునీటిని తొక్కుకుంటూ వెళ్లాల్సి వస్తోంది. కాశీపేటలో జాతర ముందు నుంచి ఇదే దుస్థితి నెలకొంది. జాతర ఊరేగింపు సమయంలో భక్తులు మురుగునీటిని తొక్కుకుంటూ వెళ్లాల్సి వచ్చింది. దక్షిణపు వీధిలో కూడా ఇదే పరిస్థితి. ఇక్కడ అనేకసార్లు కాలువలో వ్యర్థాలు తొలగించిన ఇదే పరిస్థితి నెలకొంది. ప్రధానంగా హోటల్, నివాసాలు నుంచి వచ్చే వ్యర్థాలతో కాలువ నిండిపోతోంది. మురుగునీరంతా రోడ్డుపై ప్రవహించడంతో పాదచారులు అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతాల్లో కాలువలు శుభ్రం చేసిన దాఖలాలు లేవు.



పోలీస్‌స్టేషన్ ముందు మురుగు

పరిశీలించి శుభ్రం చేయిస్తాం..

జాతర సమయంలో పట్టణంలోని అనేక వార్డులోని కాలువలో వ్యర్థాలు, చెత్తాచెదారం తొలగించాం. కొన్ని ప్రాంతాల్లో శుభ్రత చర్యలు చేపట్టాల్సి ఉంది. ప్రస్తుతం రాజావీధి, కాశీపేట, దక్షిణపు వీధి ప్రాంతాల్లోని కాలువలు శుభ్రం చేసి ప్రజలు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకుంటాం.

- రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, వెంకటగిరి

హెచ్చరిక బోర్డు తొలగింపు

డక్కిలి : అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును అధికారుల ముందే తొలగించి తగలపెట్టిన ఘటన శనివారం డక్కిలి మండలంలోని పలుగోడులో చోటుచేసుకొంది. భూవివాదం నేపథ్యంలో తహసీల్దార్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు వీఆర్వో ఆమని, వీఆర్ఏలు శుక్రవారం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. దీనిపై ఆగ్రహించిన ఓ గిరిజన సంఘ నాయకురాలు గిరిజనులతో కలసి హెచ్చరిక బోర్డును రెవెన్యూ సిబ్బంది ఎదుటే తొలగించి తగలపెట్టారు.